అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 14 మార్చి 2025 పేజీలు : 04

# మంత్రి నారాలోకేష్‌పై అనంతపురం కోర్టులో వైసిపి నాయకులు పిటిషన్

## - సోషియల్ మీడియాలో తమ నాయకులను కించ పరిచారని ఫిర్యాదు







విలేకర్లతో మాట్లాడుతున్న వైసిపి నేత చవ్వా రాజశేఖర్‌రెడ్డి, కోర్టు బయట వైసిపి నాయకులు, న్యాయవాదులు

**అనంతపురం, మార్చి 13 ప్రభాతవార్త బ్యూరో**

తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, మంత్రి నారాలోకేష్‌పై గురువారం అనంతపురం కోర్టులో వైసిపి నాయకులు ఫిర్యాదు చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. తమ నేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ మంత్రులు రోజా, విడతల రజినిలను కించ పరుస్తూ సోషల్ మీడియాలో అసభ్యంగా పోస్టింగులు పెట్టారని ఆరోపిస్తూ వైసిపి అనంతపురం నేత చవ్వా రాజశేఖర్‌రెడ్డి అనంతపురం జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వారి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు నారపరెడ్డి, పసలూరు రఘునాథరెడ్డి, మోహన్, ప్రభాకర్‌రెడ్డి, వైసిపి లీగల్ సెల్ తరపున న్యాయవాదులు ఉమాపతి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోర్టు బయట వైసిపి నేత చవ్వా రాజశేఖర్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. తమ నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ మంత్రులు రోజా, విడతల రజినిల ఫోటోలను మర్ఫింగ్ చేసి కించ పరిచే విధంగా అశ్లీలంగా సోషల్ మీడియాలో పోస్టింగులు పెట్టారని ఆరోపించారు. యేసు క్రీస్తు స్థానంలో తమ నేత వైఎస్ జగన్ ఫోటో పెట్టి మార్ఫింగులు చేసి క్రిస్టియన్ల మనోభావాలను దెబ్బతీసే విధంగా యత్నించారన్నారు. 2024 సంవత్సరం డిసెంబర్ 21వ తేదిన ఐటిడిపి వారు సోషల్‌మీడియాలో పోస్టింగులు పెట్టడం తాను చూశానని తాను ఇంట్లో కూర్చుని ఈ పోస్టింగులు చూశానని ఐ టిడిపి వెనుక టిడిపి జాతీయ కార్యదర్శి నారాలోకేష్ హస్తం ఉందని, తాను భావించానని అందుకే తగిన చర్యలు తీసుకోవాలని న్యాస్థానాన్ని ఆశ్రయించినట్లు ఆయన తెలిపారు. గత ఏడాది డిసెంబర్ 21వ తేదిన అనంతపురం టూ టౌన్ సిఐకి ఈ విషయంపై ఫిర్యాదు చేశానని, అయితే కేసు కూడా నమోదు చేయలేదన్నారు. ఈ పరిస్థితుల్లో జిల్లా ఎస్పీకి సైతం ఈ ఫిర్యాదును పంపామన్నారు. అయినా స్పందన లేనందున తప్పనిసరి పరిస్థితుల్లో న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చిందని చవ్వా రాజశేఖర్‌రెడ్డి తెలియజేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసిపి వారిపై కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని చిన్న చిన్న పోస్టింగులకే వైసిపి వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని టిడిపి వారు సోషల్ మీడియాలో పెద్ద పెద్ద పోస్టింగులు పెట్టినా వైఎస్ కుటుంబాన్ని వివిధ రూపాల్లో అప్రదిష్టపాలు చేసినప్పటికీ అందుకు బాధ్యులైన టిడిపి వారిపై పోలీసులు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

# హనుమంత వాహనంపై కోనేటి రాయుడు విహారం..



**కదిరి, మార్చి 13 ప్రభాతవార్త**

ప్రముఖ ప్రసిద్దిగాంచిన లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారు హనుమంత వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. త్రేతాయుగంలో రామలక్ష్మణులు తన భుజస్కంధాలపై మోసిన హనుమంతుడు కలియుగంలో మరోసారి నరసింహుడికి వాహనంలా మారి తన కోరిక తీర్చుకుంటారని భక్తులు విశాసం. రంగురంగుల విద్యుత్ దీపాల అలంకరణల, మల్లెల సౌర బలనడుమ తీరువీధుల్లో విహరించిన స్వామి వారిని దర్శించుకోవడానికి వేలాది మంది భక్తులు హాజరయ్యారు. నమో నరసింహా అంటూ కదిరి పురవీధులు మారు మ్రోగాయి.

హనుమంత వాహనంపై భక్తులకు దర్శనమిస్తున్న శ్రీవారు

# వాహనదారులు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి ప్రయాణించే విధంగా చూడాలి

## -వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలి -జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, మార్చి 13 ప్రభాతవార్త**

వాహనదారులు హెల్మెట్, సీటు బెల్ట్ ధరించి ప్రయాణించే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు. అనంతపురం నగరంలోని ఆల్ ఇండియా రేడియో స్టేషన్‌లో గురువారం ఉదయం నిర్వహించిన ఆకాశవాణి అనంత మిత్ర ఫోన్ ఇన్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని జిల్లాలో రవాణాశాఖ సేవలు, సమస్యలపై ప్రజలకు పలు సూచనలు అందచేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు ఫోన్ ద్వారా జిల్లా కలెక్టర్‌కు పలు సమస్యలను తెలియచేయగా వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫోన్ ద్వారా గార్లదిన్నె నుండి మహబూబ్‌బాషా మాట్లాడుతూ చిన్న పిల్లలు వాహనాలు నడుపుతున్నారని, అలాగే ప్రమాదాల బారిన పడి ఆసుపత్రి పాలవుతున్నారని, వారు హెల్మెట్ లేకుండా లైసెన్స్ లేకుండా వాహనం నడుపుతున్నారని వారిని పోలీసులు ఆపి ఫైన్ వేస్తున్నారని, ఆ ఫైన్‌ను మీసేవ కేంద్రాల్లో కట్టాలని పంపడం వల్ల ఫైన్ మొత్తం 130 వేస్తే దానికి మీసేవ కేంద్రాల్లో అదనంగా 30 రూపాయలు కట్టడం జరుగుతోందని అలాకాకుండా వారికి ఒక యాప్ వున్నట్లయితే 30 రూపాయలు తగ్గుతుందని ఈ సౌకర్యాన్ని కల్పించాలని కోరాడు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హెల్మెట్ ధరించి లైసెన్స్ కలిగి వుండడం వల్ల ఎలాంటి రుసుము కట్టనవసరం వుండదని ఈ విషయాన్ని గమనించాలన్నారు. తల్లితండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని అలా ఇచ్చినట్లయితే తల్లితండ్రులు కూడా నేరం చేసిన వారవుతారని, అలాగే తల్లిదండ్రులకు స్టేషన్ పిలిచి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతున్నదని, ఈ విషయమై ప్రభుత్వం రవాణా శాఖ అధికారులు పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. అనంతపురం రూరల్‌లోని ఆకుతోటపల్లికి చెందిన బాబు మాట్లాడుతూ ఇంటెల్ కాలేజ్ రోడ్డులో స్కూళ్లు, కాలేజీలు వుండడం వల్ల రోడ్డు దాటుకోవడానికి చాలా ఇబ్బందిగా వుందని డివైడర్లు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రవాణా శాఖ, పోలీసు వారు కలిసి ఆ ప్రదేశాన్ని పరిశీలించి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. గార్లదిన్నె మండలం కోటంకకు చెందిన వెంకట్రాముడు మాట్లాడుతూ అనంతపురం నుండి కోటంక గ్రామానికి 2014లో రెండు బస్సులు ఈ ప్రాంతానికి ఉండేవని, ప్రస్తుతం విద్యార్థుల కోసం ఉదయం, సాయంత్రం బస్సులు మాత్రమే నడుపుతున్నారని, 20 కిలోమీటర్లు బైకుల్లో వెళ్లడం జరుగుతోందని మహిళలకు చాలా ఇబ్బందిగా వుందని, అదనంగా బస్సులను ఈ ప్రాంతానికి నడపాలని కోరారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్టీసి అధికారులు మీ ప్రాంతాన్ని పరిశీలించి అదనపు బస్సు అవసరమైతే ఇంకొక బస్సును నడిపేందుకు చర్యలు తీసుకుంటారని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా 17 మంది ఫోన్ ద్వారా పలు రకాల సమస్యలను జిల్లా కలెక్టర్‌కు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డిటిసి వీర్రాజు, ఆల్ ఇండియా రేడియో డైరెక్టర్ నాగేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




ఫోన్ ఇన్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

# పేదల జీవితాల్లో వెలుగులే లక్ష్యం

## - మలుపు తిప్పిన సెర్ప్ ఉద్యోగం - పేదల దరికి ప్రభుత్వ ఫలాలు - పేదరిక నిర్మూలన కోసం తోడ్పాటు

## - ప్రభాత వార్త ఇంటర్వ్యూలో డీఆర్‌డీఏ పీడీ ఈశ్వరయ్య



జిల్లా కలెక్టర్‌కు మొక్కను అందజేస్తున్న డీఆర్‌డీఏ పీడీ బి.ఈశ్వరయ్య

**అనంతపురం న్యూటౌన్, మార్చి 13 ప్రభాతవార్త**

గ్రూపు-1స్థాయి అధికారిగా చూడాలని తండ్రి తలిచారు. బోధన రంగంలో ప్రొఫెసర్‌గా రాణించాలనేది తనయుడి కోరిక. ఈ రెండింటి సంఘర్షణల నడుమ ఉద్యోగాన్వేషణ మొదలు పెట్టారు. 1993లో గ్రూప్-1 పోస్టుకు ప్రయత్నించి ప్రిలిమ్స్ వరకు మాత్రమే వెళ్లారు. ఆ తర్వాత గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్)లో ఉద్యోగ అవకాశం ఆయన ఆశయాన్ని మలుపు తిప్పింది. ఇందులో కూడా ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు నింపడానికి ఇదే సరైన అవకాశమని భావించారు. తద్వారా తల్లిదండ్రులను ఒప్పించి సంతోషకరంగా విధులు నిర్వర్తిస్తూ ముందుకు సాగిపోతున్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధిసంస్థ (డీఆర్‌డీఏ) ప్రాజెక్ట్ డైరెక్టర్ (పీడీ)గా పనిచేస్తున్న బావికాటి ఈశ్వరయ్య గురించి వార్త ప్రత్యేక కథనం. ఆయన అనేక అంశాలను పంచుకున్నారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...

**కుటుంబ నేపథ్యం..** మాది ఆత్మకూరు మండలం సనప గ్రామం. మాది వ్యవసాయ కుటుంబం. తల్లిదండ్రులు కృష్ణమ్మ, పెద్ద సిద్దన్న. ఏడుగురు సంతానంలో నేను రెండవ వాణ్ని. పదిమందికి అన్నం పెట్టే అన్నదాత ఇంట పుట్టిన మమ్మల్ని ఉన్నతస్థాయిలో చూడాలనుకున్నారు. అందరినీ బాగా చదివించారు. ఒక సోదరుడు అడ్వొకేట్‌గా.. మరో సోదరుడు డిగ్రీ కళాశాల లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. నలుగురు సోదరీమణులు గృహిణులుగా ఉన్నారు.

**విద్యాభ్యాసం :** స్వగ్రామం సనప ప్రాథమిక పాఠశాలలో 1 నుంచి 3 వరకు, 4 నుంచి 6 వరకు తిరుపతిలోని వేర్పేడు వ్యాసాశ్రమం, 7వ తరగతి అనంతపురం విద్యారణ్య ఓరియంటల్ స్కూల్, 8 నుంచి 10వ తరగతి వరకు పొట్టి శ్రీరాములు నగర పాలక ఉన్నత పాఠశాల, ఇంటర్మీడియెట్ ప్రభుత్వ బాలుర కళాశాల, డిగ్రీ ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో సాగింది. తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరు అన్నమలై యూనివర్సిటీలో బీఈడీ చేశాను. డిప్లొమా (ఐఆర్‌పీఎం) కోర్సు కూడా చేశాను. ఎస్కేయూనివర్సిటీలో పీజీ,ఎంఫిల్ చేశాను. ప్రస్తుతం అదే యూనివర్సిటీలో పీహెచ్‌డీ చేస్తున్నాను.

**ఉద్యోగ ప్రస్థానం :** నేను గ్రూప్-1 అధికారి కావాలని నాన్న కోరుకున్నాడు. నేనేమో ప్రొఫెసర్ కావాలనుకున్నాను. అయితే డిగ్రీ పూర్తయిన తర్వాత స్పిక్ డీఏపీ కంపెనీలో జిల్లా కో ఆర్డినేటర్‌గా ఆరు నెలలు పనిచేశాను. అనంతరం విజయ డెయిరీలో జూనియర్ అసిస్టెంట్‌గా ఏడాదిపాటు విధులు మిగతా 4 లో...



మంత్రి జె.సి.దివాకర్‌రెడ్డి చేతులు మీదుగా ఉత్తమ అవార్డు అందుకుంటున్న దృశ్యం

# విద్యార్థులు తమ సత్తా ఏమిటో ప్రపంచానికి చూపించాలి..

## - ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని వాటి సాధనకు కృషి చేయాలి

## - గుత్తి గేట్స్ కాలేజీలో అధ్యాపకుడిగా మారిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్





కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ,హాజరైన విద్యార్థులు

**గుత్తి, మార్చి 13 : (ప్రభాతవార్త)**

మీ కలలను.. మీ సామర్థ్యాలను.. మిమ్మల్ని మీరు విశ్వసించాలని, అప్పుడే విజయం సాధించగలరని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం గుత్తి పట్టణ శివారులోని గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రీసెర్చ్ సెంటర్ ను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో "నా ప్రయాణం.. స్ఫూర్తిదాయకమైన ప్రసంగం"లో భాగంగా విద్యార్థులతో జిల్లా కలెక్టర్ ఇంటరాక్ట్ అయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ అనేది కేవలం అకడమిక్స్ గురించి మాత్రమే కాదని, ఇది సృజనాత్మకత మరియు సమస్య పరిష్కారానికి సంబంధించినదన్నారు. విద్యార్థులు ప్రపంచానికి భవిష్యత్తు రూపకర్తలని, వాస్తవ ప్రపంచ సమస్యలకు పరిష్కారాలను రూపకల్పన చేస్తారన్నారు. మీ ఆలోచనలు, మీ అభిరుచి, మీ పట్టుదల మనం నివసిస్తున్న ప్రపంచాన్ని తీర్చిదిద్దుతాయన్నారు. మీ కలలను, సామర్థ్యాలను, మిమ్మల్ని మీరు విశ్వసించాలని విద్యార్థులకు సూచించారు. వైఫల్యం విజయానికి వ్యతిరేకం కాదని, అది విజయంలో ఒక భాగమని గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి పొరపాటు, ప్రతి ఎదురుదెబ్బ నేర్చుకోవడానికి, ఎదగడానికి ఒక అవకాశమన్నారు. స్వామి వివేకానంద చెప్పినట్టు "కెరటం నాకు ఆదర్శం లేచి పడుతున్నందుకు కాదు, పడినా లేస్తున్నందుకు" అని అన్నారు. విద్యార్థులు వారి సత్తా ఏంటో ప్రపంచానికి చూపించాలని, రిస్క్ తీసుకోవడానికి, ప్రయోగాలు చేయడానికి, భయపడవద్దన్నారు. ఇంజనీర్లుగా మార్పు తెచ్చే శక్తి మీకు ఉందని, సృష్టించడం, సృజనాత్మకత, ప్రేరణ కలిగించడం ద్వారా మీరు ఎంచుకున్న రంగంలో మిగతా 4 లో...

# ఘనంగా కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు

**పుట్టపర్తి (కలెక్టరేట్), మార్చి 13 ప్రభాతవార్త**

వాల్మీకి రామాయణాన్ని సంస్కృతం నుండి తెలుగు అనువదించిన తొలి కవయిత్రి ఆతుకూరి మొల్ల మాంబ జయంతి వేడుకలను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. గురువారం కలెక్టరేట్ నందు కవయిత్రి మొల్లమాంబ చిత్రపటాన్ని ఏర్పాటుచేసి జిల్లాకలెక్టర్ టీ .ఎస్.చేతన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ జగన్ మాట్లాడుతూ రామాయణాన్ని సంస్కృతం నుండి తెలుగులోకి అనువదించిన కుమ్మరుల ఆడపడుచు తొలి తెలుగు మహిళా కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని సూచించడంతో మొల్లమాంబ జయంతి వేడుకలను నిర్వహించినట్లు తెలిపారు. కవయిత్రి మొల్లమాంబ రామాయణాన్ని సంస్కృతం నుండి తెలుగులోకి అనువదించారని, కేవలం 8 సంవత్సరాల ప్రాయంలో వీధి నాటకం ద్వారా శ్రీరామ చరిత్రను చూడడం జరిగిందని, రామాయణం మన భాషలో ఎందుకు చెప్పకూడదని ఆలోచన అనేక కలిగి తెలుగు అనువాదానికి దారి తీసిన పరిస్థితులను వివరించారు. అలాగే కుమ్మర కుల వృత్తుల గురించి కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు వెంకటనారాయణ, రెడ్డప్ప, లింగేష్, నాగరాజు, రమణ, శివ సురేష్ రామచంద్ర, నాగభూషణం , రాజప్ప తదితరులు పాల్గొన్నారు.



మొల్ల మాంబ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్ టీ.ఎస్. చేతన్

# మహిళలు ధైర్యంగా జీవించాలి

## - మహిళా అంటే సమాజంలో ఒక శక్తి - హిందూపురంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు - హాజరైన ఎస్పీ, జడ్జి, తదితరులు







సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ రత్న , జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం , సమావేశానికి హాజరైన మహిళలు

**హిందూపురం టౌన్ మార్చి 13 ప్రభాతవార్త**

సమాజంలో మహిళలు ధైర్యంగా జీవించాలని జడ్జి లలిత లక్ష్మి అన్నారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం హిందూపురం సమీపంలోని తూముకుంట వద్ద ఓ ఫంక్షన్ హాల్ లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శన, తదితర కార్యక్రమాలు అందరిని అల్లరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్జి లలిత లక్ష్మితో పాటు, జిల్లా ఎస్పీ రత్న హాజరయ్యారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రత్న మాట్లాడుతూ మహిళలు రాజ్యాంగ హక్కులను వినియోగించుకోవాలని నేటి సమాజంలో చిన్నచిన్న సమస్యలకు గొడవలు పడి భార్యాభర్తలు విడిపోతున్నారని పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు కలిసి జీవించాలని సూచించారు మహిళలు అంటే సమాజంలో ఒక శక్తి అని ప్రతి మహిళ వంటింటికే పరిమితం కాకుండా స్వశక్తితో ధైర్యంగా ముందుకెళ్లాలని చెప్పారు హౌస్ వైఫ్ అంటే నిరుద్యోగి కాదని అది కూడా ఒక ఉద్యోగమేనని మహిళలు ఇంట్లో పని చేసుకుంటూ బయట సంపాదిస్తున్నారని ప్రతి ఒక్క మహిళా కూడా స్వసక్తితో జీవిస్తూ అందరికీ ఆదర్శంగా నిలవాలని తెలిపారు మహిళల కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి అనే ఒక యాప్ ను రూపొందించడం జరిగిందని ఆండ్రాయిడ్ మొబైల్ ఉన్న ప్రతి ఒక్కరు ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని పర్మిషన్ ఇచ్చిన తర్వాత ఎస్ఓఎస్ బటన్ నొక్కితే సమాచారం నేరుగా పోలీసు శాఖకు వెళుతుందని అన్నారు ఆపదలో ఉన్న మహిళలను రక్షించడం కోసం పది నిమిషాలలో సంబంధిత పోలీసు శాఖ వారు సదరు మహిళా దగ్గరకు చేరుకుంటారని కావున ప్రతి ఒక్క మహిళ శక్తి యాప్ను డౌన్లోడ్ చేసుకొని సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు అదేవిధంగా సత్యసాయి జిల్లాను నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు సహకరించాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో హిందూపురం డిఎస్పి కెవి మహేష్, సిఐలు కరీం, ఆంజనేయులు, జనార్ధన్, ఒకటవ పట్టణ ఎస్సై శ్రీధర్, చిలమత్తూరు ఎస్సై మునీర్ అహ్మద్, పోలీసు సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

# వివాదాస్పద ఏఒ రాంప్రసాద్‌పై చర్యలేవి..!!

## - లిఖిత పూర్వక ఫిర్యాదులు అందినా చర్యలు శూన్యం - రెండవసారి విచారణ పూర్తయి 40 రోజులు గడిచినా చర్యలు తీసుకోని వైనం - రాజకీయ ఒత్తిళ్లే కారణమా ?



ఏఒ రాంప్రసాద్ (ఫైల్‌ఫోటో)

**గుంతకల్లు, మార్చి 13 ప్రభాతవార్త**

గుంతకల్లు ప్రభుత్వాసుపత్రిలో ఏఒ (అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్)గా పనిచేస్తూ ప్రస్తుతం సెలవులో వున్న వివాదాస్పద అధికారి రాంప్రసాద్‌పై ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆసుపత్రిలో పనిచేసే మహిళా పారిశుధ్య కార్మికులపై లైంగిక వేధింపులకు పాల్పడటమే కాకుండా సిబ్బందిని వేధింపులకు గురి చేశాడని ఆయనపై ఆరోపణలు వున్నాయి. వీటిపై స్పందించిన ఉన్నతాధికారులు రెండు మార్లు విచారణ కమిటీ బృందాలను నియమించారు. గత ఏడాది డిసెంబర్ 28న సత్యసాయి జిల్లా మడకశిర ఏరియా ఆసుపత్రి నుండి డాక్టర్ దివాకర్ బృందం, అలాగే ఈ ఏడాది ఫిబ్రవరి 1న రెండవసారి కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నుండి డాక్టర్ బాలాజీకుమార్ బృందాలు సమగ్ర విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదించారు. బాధితులు ఒక్కొక్కరితో వేర్వేరుగా సమావేశమై లిఖితపూర్వక ఫిర్యాదులను స్వీకరించారు. రెండవసారి నివేదిక సమర్పించి 40రోజులుగడిచినా ఇప్పటిదాకా చర్యలుతీసుకోకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. ఇందుకు రాజకీయ ఒత్తిళ్ళే కారణమా, లేక అధికారుల నిర్లక్ష్యమా అని పలువురు చర్చించుకుంటున్నారు. ఆయన వ్యవహార తీరు అప్పట్లో చర్చనీయాంశంగా మారింది. ఆయన వికృత చేష్టలను ఖండిస్తూ సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. ఒక బాధ్యతాయుత హోదాలో వుండి ఇలాంటి చేష్టలకు పాల్పడడం ఏంటని, ఆయనను వెంటనే విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. పలు ఆధారాలు బహిర్గతమైనా రాంప్రసాద్‌పై చర్యలు ఆలస్యం అవుతుండడంతో బాధితులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా వుండగా 59 రోజులు సెలవు కావాలంటూ రాంప్రసాద్ డిసిహెచ్ఎస్ అనుమతి కోరగా ఆయన మంజూరు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. సాధారణంగా 60 రోజులు సెలవులు కావాలంటే హెల్త్ కమీషనర్ అనుమతి పొందాల్సి వుంటుంది. ఈ వ్యవహారం హెల్త్ కమీషనర్ దృష్టికి కూడా వెళ్లడంతో ఆమె ఎక్కడ నిరాకరిస్తుందో అన్న భయంతో ఆయన తెలివిగా ఈ ఏడాది జనవరి 1 నుండి ఫిబ్రవరి 28వతేదీ వరకు 59 రోజులు మాత్రమే సెలవులు మంజూరు చేయించుకోవడం గమనార్హం. అలాగే పరోక్షంగా ఆయనకు పలువురి అధికారుల అండదండలు కూడా వున్నాయంటూ ప్రచారం జరుగుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రాంప్రసాద్‌పై చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

# ఫైబర్ నెట్ ప్రసారాలలో అంతరాయాలు తొలగించండి

## కేబుల్ ఆపరేటర్ల్ అసోసియేషన్

హిందూపురం మార్చి 13 ప్రభాతవార్త



మీడియాతో మాట్లాడుతున్న ప్రతినిధులు

ప్రతిరోజు గంటలపాటు ఏపీ ఫైబర్‌నెట్ ప్రసారాలను నిలిచిపోతున్నాయని ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని హిందూపురం పరిసర ప్రాంతాల ఏపీ ఫైబర్ నెట్, కేబుల్ టీవీ ఆపరేటర్స్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో గురువారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ప్రతి రోజు గంటల కొద్దీ సిగ్నల్స్ ఆగి పోతుండడం వలన కస్టమర్లు మా తప్పు లేకున్నా మమ్మల్ని వివిధ రకాలుగా నిందిస్తున్నారని వాపోయారు. ప్రతి ఒక్కరికి ఇంటర్నెట్ తక్కువ ధరకు అందించాలనే ప్రభుత్వ లక్ష్యానికి ప్రసారాల్లో జరిగే అంతరాయాలు తూట్లు పొడుస్తున్నాయని, వెంటనే చర్యలు తీసుకోవాలని, 2020 వరకు నడుస్తున్న విధంగా విద్యుత్ శాఖ వారి ఓపిజిడబ్ల్యు ద్వారా ప్రసారాలు తిరిగి ప్రారంభం అవడానికిచర్యలు తీసుకుని నిరంతరాయ సేవలు అందించాలని కోరారు. చెడిపోయిన ఫైబర్నెట్ బాక్సులు రిపేరు చేయడానికి ప్రతి జిల్లా కేంద్రం లో సర్వీస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, 2016 లో ఏపీ ఫైబర్నెట్ ప్రారంభం చేసినపుడు బాక్సులను ఇఎంఐ విధానంలో ఇచ్చారు. కానీ 2019 లో దానిని రెంటల్ సిస్టం కు మార్చారు., దానిని తిరిగి ఇఎంఐ విధానంలో మార్చాలి. చెడిపోయిన బాక్సులు, రీఛార్జ్ చేసుకొని బాక్సులకు నెల నెల 59 రూపాయలు ఛార్జ్ చేస్తున్న దాన్ని తీసివేసి అదనపు భారాన్ని తగ్గించాలి. ప్రెస్ మీట్ లో హిందూపురం సిటీ కేబుల్ ఆపరేటర్ల అసోసియేషన్, ఏపీ ఫైబర్ నెట్ కేబుల్ టీవీ ఆపరేటర్స్ ప్రెసిడెంట్ టి.ఎన్. వెంకటేష్, ఖలీల్, శంకర్ లాల్, గోపాల్, అశోక్, మోహన్, టెక్నీషియన్ శివ, మోతుకపల్లి శంకరప్ప,మహేష్, ఇర్ఫాన్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

# కులవివక్షత నిర్మూలనపై అవగాహన కార్యక్రమం



అధికారులు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కంబదూరు, మార్చి 13, ప్రభాతవార్త

కుల వివక్షత, అంటరానితనాన్ని నిర్మూలించి అన్ని కులాలతో సోదర భావంతో మెలగాలని కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు సూచించారు. కంబదూరు మండలం కూరాకులపల్లి గ్రామంలో గురువారం ఆర్డిఒ వసంత బాబు డిఎస్పి రవిబాబు తో కలిసి కులవివక్షత నిర్మూలనపై అన్ని కులస్తులతో సమావేశం నిర్వహించి కుల వివక్షత నిర్మూలన పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆ గ్రామంలో ఆలయాల ప్రవేశం, హోటల్లో రెండు గ్లాసుల పద్ధతి , బార్బర్ షాపుల్లో ఎస్సీలను అనుమతించకపోవడం వంటి అంశాలపై గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైనా కుల వివక్షతను పాటిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భారతదేశంలో స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు అవుతున్నప్పటికీ గ్రామాల్లో ఇంకా కుల వివక్షతను పాటించడం మంచిది కాదని ప్రజలకు తెలియజేశారు. కావున గ్రామాల్లో ప్రజలంతా సోదర భావంతో కలిసికట్టుగా జీవించాలని సూచించారు. అనంతరం ఆర్డీవో కురాకలపల్లి, కంబదూరు సచివాలయాలను తనిఖీ చేసి ప్రజలకు అందుబాటులో ఉండాలని అధికారులకు సూచించారు. గ్రామ సమస్యలపై ఎస్సీ ఎస్టీ జేఏసీ నేతలు అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో, మండల తహశీల్దార్ బాలకిషన్, రూరల్ సీఐ నీలకంఠేశ్వర , ఇన్చార్జ్ ఎంపీడీవో గూడన్న ,ఎస్సై ప్రవీణ్ కుమార్, హాస్టల్ వార్డెన్ నాగరాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట

కనేకల్లు, మార్చి 13 ప్రభాతవార్త:



విగ్రహ ప్రతిష్టకు సిద్ధమైన ఆలయం

కనేకల్లు మండల కేంద్రం కనేకల్ క్రాస్ నందు గల శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి నూతన ఆలయం మరియు కలశ ప్రతిష్ట మార్చి 15వ తేదీ నుండి 17వ తేదీ వరకు మూడు రోజుల కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు ఆలయ సభ్యులు తెలిపారు. కనేకల్ పరిధిలో ఉన్న కనేకల్ క్రాసింగ్ లోని రాయదుర్గం రోడ్డు నందు నూతనంగా నిర్మించబడిన శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయం నందు మార్చి 15 శనివారం నుండి 17వ తేదీ సోమవారం వరకు నూతన దేవాలయం నందు విశేష పూజలు హోమాలు మూల విగ్రహం అయిన శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ప్రతిష్ట కార్యక్రమం మరియు సర్వ దేవతల ప్రతిష్ట కార్యక్రమాలు మరియు ఆలయ రాజగోపురమునకు కలశ ప్రతిష్ట మరియు కుంభాభిషేక ములు నిర్వహించ బడును. ఉదయం 10 గంటలకు భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహిస్తామని భక్తులందరూ ఈ కార్యక్రమాన్ని జయప్రదంగా తమ వంతు సహకారాలు అందించాలని శ్రీ ఆంజనేయస్వామి ఆలయ భక్తజన బృందం వారు తెలిపారు.

# ఎండా కాలంలో నీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టండి...

రాయదుర్గం, మార్చి 13 ప్రభాతవార్త:



కమీషనర్‌తో చర్చిస్తున్న తెదేపా నాయకులు...

ఈ ఎండాకాలం లో పట్టణంలో నీటి సమస్య తలెత్త కుండా చర్యలు చేపట్టాలని తెలుగు దేశం పార్టీ పట్టణ కన్వీనర్ పసుపులేటి నాగరాజు స్థానిక మున్సిపల్ కమీ షనర్ దివాకర్‌రెడ్డిని కోరారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ చాంబర్‌లో మున్సిపల్ కమిషనర్‌ని ఆయన కలిపి పలు సమస్యలను విన్నవించారు. ఈ సందర్బంగా నాగరాజు మాట్లాడుతూ పట్టణంలో నీటి సమస్య లేకుండా చూసుకోవాలని మరియు వీధి దీపాలు చాలా చోట్ల వెలగడం లేదని, వాటిని సరిచేసి కొన్నిచోట్ల కొత్త వీధి దీపాలను ఏర్పాటు చేయాల తెలిపారు. పట్టణంలోని 15వ వార్డులో ఎలుగుబంటి తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోందని, జెఆర్ఎస్ కాలనీలో సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని, కోతిగుట్టలోని ఆంజినేయస్వామి దేవాలయం వద్ద మరియు స్టోర్ ప్రాంతంలో నీటి వాల్ వేయాలని కమీషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కొండాపురం శ్రీనివాసులు, కేడిమి తిప్పేస్వామి, దాసరి సత్యనారాయణ, ప్రహ్లాద, గోవిందు, పైతోట శీన తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబాకు వెండి ఊయల బహూకరణ..

డి.హీరేహాళ్, మార్చి 13 ప్రభాతవార్త:



ఆలయ కమిటి సభ్యులకు ఊయల అందిస్తున్న దృశ్యం

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు, సాయిబాబా ఆలయ గౌరవాధ్యక్షులు నాయకుల బండి కిష్టప్ప తన సతీమణి సరస్వతి కుటుంబ సభ్యులతో కలిసి సాయిబాబాకు వెండి ఊయల బహూకరించారు. గురువారం రాయదుర్గం పట్టణంలోని షిర్డి సాయిబాబా ఆలయంలో కుటుంబ సభ్యులు హరీష్‌కుమార్, భారతి, కృష్ణవేణి, లోహిత్, నరసారెడ్డి, నరేంద్రలతో కలిసి వయందర్గా సాయిబాబాకు ప్రత్యేక పూజలు చేయించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం సాయి బాబా ఆలయ కమిటి అధ్యక్షులు రాధాకృష్ణ, కోశాధికారి లక్ష్మన్నల చేతుల మీదుగా వెండి ఊయలను బాబా వారికి బహుమానంగా అందచేశారు. ఈ సందర్బంగా వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండి మాట్లాడుతూ భక్తులకు ఆధ్యాత్మిక బోధన చేయడానికి బాబా దేవదూతగా అవతారం ఎత్తారని, మానవులు త్రికరణ శుద్ధితో వెలగాలన్న సందేశాన్ని బోధించడం మానవళికి బాబా సూక్తులు మార్గదర్శమని ఆయన కొనియాడారు. మనిషిగా జన్మించిన ప్రతి ఒక్కరూ తమ జీవన ప్రమాణంలో భాగంగా ఆధ్యాత్మిక చింతనలో మెలగడం అత్యుత్తమమైన మార్గమని, ఇది మానవ జన్మకు ముక్తి, మోక్షమని బాబా బోధించిన ఈ ఆధ్యాత్మిక బోధనలను తప్పక పాటించి తమ జన్మను మానవులు సార్థకం చేసుకోవాలని ఆయన కోరారు.



సాయిబాబాకు బండి కుటుంబ సభ్యులు బహూకరించిన వెండి ఊయల

# గర్భవతుల ఆకలి తీర్చడం నా పూర్వజన్మ పుణ్యం

## -లేపాక్షి ఆలయ చైర్మన్ రామానందన్

లేపాక్షి, మార్చి 13 ప్రభాతవార్త



గర్భవతలకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

గర్భవతుల ఆకలి తీర్చడం నా పూర్వ జన్మ పుణ్యమని లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రామానందన్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలకు విచ్చేసిన గర్భవతులకు కీ॥శే॥ రమామణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాదాపు 70 మంది మహిళలకు ఉచితంగా పౌష్టికాహారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తల్లి పేరు మీద మాతృమూర్తులకు (గర్భవతులకు) భోజనం అందచేయడం నా అదృష్టమని అయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం డాక్టర్లు, వైద్య సిబ్బంది, గర్భవతులు, చైర్మన్ రామానందన్ మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

# చిరుతల సంచారంతో... భయాందోళనలో రైతులు

కంబదూరు, మార్చి 13, ప్రభాతవార్త



చిరుతలు సంచరిస్తున్న దృశ్యం

కంబదూరు మండల కేంద్రంలోని సిద్దల గవ్వ కొండ వద్ద పంట పొలాల సమీపంలో గురువారం చిరుతల సంచారం కలకలం రేపింది. చిరుతల సంచారంతో పొలాల్లోకి వెళ్లాలంటే భయాందోళనకు గురవుతున్నమని రైతులు తెలిపారు. నిన్నటి రోజు రాత్రి కూడా పొలంలోకి వెళ్తున్న ఓ రైతుపై చిరుత దాడికి యత్నించినట్లు సమాచారం.ఇప్పటికే పశువుల కాపర్లకు చెందిన పలు గొర్రెలను చిరుత హతమార్చినట్లు రైతులు తెలియజేశారు. మూడు రోజుల నుంచి చిరుతలు సంచరిస్తుండడంతో రాత్రిపూట ప్రాణాలు అరి చేతిలో పెట్టుకుని పొలాల్లోకి వెళ్తున్నామని రైతులు వాపోతున్నారు. కావున అటవీశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.సామాజిక మాధ్యమాల్లో వార్తలు ప్రచురించడం కావడంతో అటవీశాఖ అధికారులు సిద్ధ గవ్వ కొండ ప్రాంతాన్ని పరిశీలించి రైతులకు ధైర్యాన్ని కల్పించారు.

# ఆర్టీసీ కండక్టర్ నాగన్న గుండెపోటుతో ఆకస్మిక మృతి

## పలువురి సంతాపం

కళ్యాణదుర్గం, మార్చి 13 ప్రభాతవార్త



గుండెపోటుతో మరణించిన ఆర్టీసీ కండక్టర్ నాగన్న

కళ్యాణదుర్గం ఆర్టీసీ డిపోలో కండక్టర్గా పనిచేస్తున్న నాగన్న బుధవారం అర్ధరాత్రి గుండెపోటుకు గురై ఆకస్మికంగా మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆర్టీసీ కార్మిక పరిషత్ డిపో సెక్రటరీగా కార్మిక సమస్యలపై నిరంతరం పోరాటం చేసి కార్మికులకు అండగా నిలిచే నాయకుడు చిన్న వయసులోనే మరణించడం దురదృష్టకరమని పలువురు కార్మిక సంఘాల నాయకులు పేర్కొన్నారు. అంతేకాకుండా కండక్టర్ గా విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసి, అందరికీ ఆదర్శంగా నిలిచే వారన్నారు. ఈ సందర్బంగా డిపో మేనేజర్ రామచంద్ర, తిరుపతి డిపో మేనేజర్ రామచంద్ర నాయుడు, మర్రిస్వామి, వినియోగదారుల సంఘం అధ్యక్షుడు కిషోర్ కుమార్, ఓబులరాజు, టిడిపి యువ నేత దేవినేని అవినాష్ ఆర్టీసీ కండక్టర్ నాగన్న ఆకస్మిక మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ, సంతాపాన్ని ప్రకటించారు.

# రైతు సంఘం మండల కార్యవర్గం ఏర్పాటు.

కనగానపల్లి మార్చి 13 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఓబులేసు దేవాలయం వద్ద గురువారం నూతన రైతు సంఘం మండల కార్యవర్గంను రైతుసంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నగిరి కాటమయ్య, రైతు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి బెల్లం మహదేవ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల రైతు సంఘం గౌరవ అధ్యక్షులుగా జింకల మాద న్నరైతు సంఘం మండల అధ్యక్షులుగా అంకె ఆదినారాయణ, రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి పసల నాగరాజు, రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ అంకె నగేష్, మండల రైతు సంఘం ఉపాధ్యక్షులు గా గవ్వల ప్రసాద్, బద్దలాపురం వి. శ్రీరాములు,సహాయ కార్యదర్శులుగా ఎస్. రాజేంద్ర ,పామాల రాము ను ఏకగ్రీవంగా మండల కమిటీని ఎన్నుకోవడం జరిగినది. రైతు సంఘం రాష్ట్ర నాయకులు అన్నగిరి కాటమయ్య, జిల్లా రైతు సంఘం నాయకులు బెల్లం మహదేవ్ మాట్లాడుతూ నూతన మండల రైతు సంఘం నాయకులు రైతు సమస్యలపై స్పందించి రైతుల పక్షాన నిలబడాలని వారికి సూచించారు.

# ఎంజీఎం హైస్కూల్లో ఆరోగ్య అవగాహన



ఆరోగ్య సూత్రాలు వివరిస్తున్న డాక్టర్ కేశవులు

హిందూపురం మార్చి 13 ప్రభాతవార్త

అఖిల భారత చిన్నపిల్లల వైద్యుల సమాఖ్య వారి "సంకల్ప్ సంపూర్ణ స్వాస్థ్య "బడిపిల్లల ఆరోగ్య అవగాహన కార్యక్రమం పట్టణంలోని ఎంజీఎం హైస్కూల్లో బుధవారం నిర్వహించారు. శ్రీ సత్యసాయి జిల్లా చిన్నపిల్లల వైద్యుల సమాఖ్య అధ్యక్షులు, చిన్నపిల్లల వైద్యులు, హిందూపురం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి విశ్రాంత మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె. కేశవులు, సమాఖ్య కార్యదర్శి డా. రామచంద్రరావు, డా. ఆదినారాయణ నేతృతంలో విద్యార్థులకు వివిధ ఆరోగ్య అంశాలపై విస్తృత అవగాహన కల్పించారు. ఇది తమ 23వపాఠశాల విద్యార్థుల ఆరోగ్యఅవగాహనకార్యక్రమం అని చెప్పారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి నాయకుని జన్మదినం

హిందూపురం మార్చి 13 ప్రభాతవార్త



శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మంగేష్ పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. మిత్రులు, సన్నిహితుల మధ్య కేక్ కట్ చేశారు. మున్సిపల్ చైర్మన్ రమేష్, ఎమ్మెల్యే రాజకీయకార్యదర్శి శ్రీనివాసరావు, పిఏబాలాజీ,పలువురు కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలోపాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

హిందూపురం టౌన్ మార్చి 13 ప్రభాతవార్త



చిన్నారులతో డీఎస్పీ మహేష్

హిందూపురం పట్టణంలోని టీబీ కాలనీలోని భాష్యం పాఠశాలలో గురువారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హిందూపురం డిఎస్పి కెవి మహేష్ హాజరయ్యారు ఈ సందర్భంగా చిన్నారులను ఉద్దేశించి డిఎస్పీ మాట్లాడుతూ తల్లిదండ్రులు చిన్నారులకు సెల్ ఫోన్లు ఇవ్వకుండా విద్యతోపాటు క్రీడలపై మమకారం పెంచే విధంగా పెంచాలని క్రీడలు ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు నేటి సమాజంలో చిన్నారులు సెల్ఫోన్లో వల్ల చెడిపోతున్నారని అన్నారు పిల్లల ఆరోగ్యం ఆహారపు అలవాట్లు పడి తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అశోక్ కుమార్, హెచ్‌ఎం సల్మా భాను ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

# త్రాగు నీటి కోసం మహిళల నిరసన

గుడిబండ మార్చి 13 ప్రభాతవార్త



ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని సిసిగిరి గ్రామపంచాయితీ ఎస్సీ కాలనీ మహిళలు తాగునీటి కోసం రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎస్ ఆర్టీసీ బస్సుకు అడ్డంగా బిందెలను ఉంచి ధర్నా నిర్వహించారు.త్వరితగతిన తాగునీటి సమస్య పరిష్కరించకపోతే ధర్నాను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ క్రమంలో సిసి గిరి ఎస్సీ మహిళలు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా తాగునీటి కోసం రైతుల బోరుబావులు ఆశ్రయిస్తూ నీరు తెచ్చుకుంటున్నామని మహిళలు వాపోయారు.విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి ప్రకాష్,ఈఓఆర్డి నాగరాజు నాయక్ సిసి గిరి గ్రామానికి చేరుకొని ఎస్సీ కాలానీని సందర్శించి బోరు బావిలో నీళ్ల పుష్కలంగా ఉన్నాయని బోరుబావికి పంప్ సెట్ కూడా ఉందని, విద్యుత్ అధికారులు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేస్తే సమస్య పరిష్కారం అవుతుందని మహిళలకు వివరించారు. అలాగే ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసేవరకు తాత్కాలికంగా ట్యాంకర్ ద్వారా నీళ్ల సరఫరా చేస్తామని హామీ ఇవ్వడంతో ఏపీఎస్ఆర్టీసీ బస్సుకు అడ్డంగా ఉన్న మహిళలు శాంతించారు.

# విద్యార్థులకు వినికిడి లోపం శాపంగా మారకూడదు

- దీన్ దయాల్ శ్రవణ ఫౌండేషన్ చేస్తున్న సేవ వెలకట్టలేనిది
- ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్
- రామగిరి మండలంలో వినికిడి యంత్రాల ఉచిత పంపిణీ

రామగిరి, మార్చి 13 ప్రభాతవార్త





మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్

విద్యార్థులకు వినికిడి లోపం శాపంగా మారకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. రామగిరి మండల కేంద్రంలో దీన్ దయాల్ శ్రవణ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వినికిడి యంత్రాలను ఉచితంగా అందించేందుకు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేశారు. రామగిరి మండలం కేంద్రంలోని పరిటాలరవీంద్ర ఆడిటోరియంలో గురువారం క్యాంపులు ప్రారంభించారు. ఈనెల 15వ వరకు ఈ క్యాంపులు జరగనున్నాయి. దారిద్ర్య రేఖకు దిగువన ఉండి, తెల్లరేషన్ కార్డు కలిగి ఉన్న ఎల్‌కెజి నుండి పీజీ వరకు చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఈ క్యాంపులు నిర్వహిస్తున్నారు. సమస్య ఉన్న వారికి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి 25వేల నుంచి 30వేల విలువగల మిషన్ ఇన్‌స్ట్రుమెంట్‌ను ఉచితంగా అందిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీరామ్ పాల్గొని వినికిడి శక్తి లేని విద్యార్థులకు వినికిడి యంత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సాధారణంగా వినికిడి లోపం వృద్ధులకు, పెద్దలకు వస్తే అంత పెద్ద సమస్యగా ఉండదని, కానీ చదువుకునే వయసులో ఇది ఉంటే చాలా ఇబ్బందులు పడుతారన్నారు. ఇలాంటి విద్యార్థుల తల్లిదండ్రులు వారిని ఎంతో ఓపికగా చూసుకోవాలని చాలా కష్టంగా ఉంటుందని అలాంటి తల్లిదండ్రులకు హాట్సాఫ్ చెప్పాలన్నారు. విద్యార్థులకు ఇది శాపంగా మారకుండా ఉండేందుకు దీన్ దయాల్ శ్రవణ ఫౌండేషన్ చేస్తున్న కృషి చాలా గొప్పదన్నారు. ఆ సంస్థ ఇప్పటికే ఎంతో మందికి మేలు చేసిందన్నారు. ఇప్పుడు రామగిరి లాంటి మారు మూల ప్రాంతాల్లో క్యాంపులు నిర్వహించి, ఉతితంగా పరికరాలు ఇవ్వడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్యాంపులు ఇంకా రెండు రోజులు ఉంటాయని వినికిడి శక్తి లేని వారు సద్వినియోగం చేసుకోవాలని శ్రీరామ్ సూచించారు.

# వ్యక్తిగత, సామూహిక సోక్ పిట్స్ నిర్మాణాలు వేగవంతం చేయండి

- ఉపాధి క్లస్టర్ సమీక్షా సమావేశంలో ఏపీడీ విజయ్‌కుమార్

ఉరవకొండ, మార్చి 13 ప్రభాతవార్త



క్లస్టర్ సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఏపీడీ విజయ్‌కుమార్

వ్యక్తిగత, సామూహిక సోక్ పిట్స్ నిర్మాణాలను వేగవంతం చేయాలని డ్వామా ఏపీడీ విజయ్‌కుమార్ సూచించారు. పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఉపాధిహామీ క్లస్టర్‌లోని ఐదు మండలాల ఏపీవోలు, ఈసీ, టీఏలతో క్లస్టర్‌స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీడీ విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఉపాధి పనులకు కూలీల సంఖ్యను పెంచాలని, రైతుల పొలాల్లో ఫారమ్‌పాండ్ల నిర్మాణాలు పెంచాలన్నారు. పశువుల పాకల నిర్మాణాలు, పశువులు ఉన్న, లేని వారికి ఎరువు గుంతల తవ్వకంపై ప్రత్యేక అవగాహన కల్పించాలని సూచించారు. మండలాల్లో ఉపాధిహామీ పథకం కింద జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి తదితర అంశాలపై ఈ సందర్భంగా కూలంకుశంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ, వజ్రకరూరు, విడపనకల్లు, బెలుగుప్ప, కూడేరు మండలాల ఉపాధిహామీ ఏపీవోలు విమల, లక్ష్మికాంతబాయి, సంజీవకుమార్, సూర్యప్రకాష్, తులసీప్రసాద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్‌కై 15న విజయవాడలో దీక్షలు

- పోస్టర్లు విడుదల చేసిన ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

ఉరవకొండ, మార్చి 13 ప్రభాతవార్త



దీక్షల పోస్టర్ల విడుదల చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

విద్యారంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలని, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలన్న డిమాండ్లతో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 15న విజయవాడలో జరిగే దీక్షల్లో విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు నందు పిలుపునిచ్చారు. గురువారం ఆయన స్థానిక నాయకులతో కలిసి దీక్షలు పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా నందు మాట్లాడుతూ ప్రభుత్వం చర్చలకు పిలిచి నెలరోజుల్లో సమస్యలు పరిష్కరిస్తామని మాట ఇచ్చి 3 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు సమస్యలు పరిష్కరించలేదని వాపోయారు. 5వేల కోట్ల రూపాయలు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపు, జీవో నంబర్ 77 రద్దు హామీలపై స్పందించకపోవడం దారుణమన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు ఫీజుల కోసం విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నాయన్నారు. ప్రభుత్వం హామీలను నిలబెట్టుకొని ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, వెటర్నరీ విద్యార్థులకు 25వేల స్టైఫండ్ ఇవ్వాలని, పీజీ కామన్ ఎంట్రెన్స్ టెస్టు రద్దు చేసి యూనివర్సిటీ పరిధిలో నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు తరుణ్, ఎర్రిస్వామి, భాస్కర్, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ లో ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోండి...!

ధర్మవరం,మార్చి13(ప్రభాతవార్త):

ధర్మవరం పట్టణంలోని గుట్టకిందపల్లి వద్దగల ఏపీ మోడల్ స్కూల్ లో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశానికి దరఖాస్తులను చేసుకోవచ్చని కళాశాల ప్రిన్సిపల్ పద్మశ్రీ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.10వతరగతిలోని ఉత్తీర్ణతలైన విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రవేశానికి మార్కుల మెరిట్ ద్వారా రిజర్వేషన్ రూల్స్ ప్రకారం ఇవ్వడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 7981171568, 7799004659, 6305974274 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# ప్రపంచ వినియోగదారుల హక్కుల పరిరక్షణ దినోత్సవంను జయప్రదం చేయండి....

కణేకల్లు, మార్చి 13 ప్రభాతవార్త:



మాట్లాడుతున్న చల్లా కిషోర్‌చౌదరి...

ఈ సంవత్సరం థీమ్ స్థిరమైన జీవనసైలికి కేవలం మార్పుఅనే అంశంపై సమావేశంను అనంతపురంలో రాజేంద్ర మునిసిపల్ హైస్కూల్లో జరిగే సమావేశంలో జిల్లా సివిల్ సప్లైస్ కలెక్టర్, డిఆర్ఓ మాలోల,సివిల్ సప్లైస్ ఆఫీసర్ పాల్గొంటారని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిలర్ సభ్యులు, రాష్ట్ర ఉత్తమ వినియోగ, సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్‌చౌదరి కోరారు. ఆన్లైన్ లావాదేవీలు పై జాగ్రత్త వహించాలని, ప్రపంచ వినియోగదారుల హక్కుల పరిరక్షణ దినము రాష్ట్ర ప్రభుత్వం రోజువారీ వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం 1986పై విశ్రుతమైన అవగాహన, మరల ఈ చట్టం సవరణ 2019ను కూడా ప్రచారం వినియోగదారుడు తీసుకొన్న వస్తువులు, నాణ్యతలోపం, ఎక్స్‌పైరీ, మ్యాన్యాక్చర్ తేదీ, ఎంఆర్‌పి ధర, విటన్నీటి పై జాగ్రత్తలు, కొన్న వస్తువులకు రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని అన్ని జిల్లా కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిలర్ సభ్యులు చల్లా కిషోర్‌చౌదరి సమావేశంలో ఈ విషయాలు వివరించారు. ఈ సమావేశంలో రిటైర్డ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున, జిల్లా వినియోగదారుల సంఘం గౌరవఅధ్యక్షులు చల్లా రాజశేఖర్‌చౌదరి, జర్నలిస్ట్ లింగప్రసాద్, మహిళా వినియోగదారుల సంఘ అధ్యక్షురాలు సెలినా చౌదరి, ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయులు కిరణ్‌చౌదరి, రోజ్లీ రాజేష్, మెడికల్ సోమశేఖర్, ఓబుళరాజు, బిఎస్ఎన్ఎల్ నారాయణ, వెటర్నరీ మల్లి, స్ఫూర్తినాప, నరసింహులు, బాబా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా వినియోదారులు చట్టం ఓ వజ్రా యుదంఅని దీనిని ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు.

# రైలుకిందపడి యువకుడి ఆత్మహత్య...!

ధర్మవరం, మార్చి 13(ప్రభాతవార్త)



షెక్షావలి (ఫైల్ ఫోటో)

ధర్మవరంలోని కేతిరెడ్డికాలనీ సమీపంలో ఓ యువకుడు రైలుకిందపడి ఆత్మహత్య చేసుకున్నట్టు హిందూపురం రైల్వే హెడ్కానిస్టేబుల్ ఎర్రిస్వామి తెలిపారు. ఎర్రిస్వామి తెలిపినవివరాల మేరకు... కేతిరెడ్డికాలనీకి చెందిన అబ్దుల్బాదర్వలీకుమారుడు షెక్షావలి(24). తండ్రికోళ్లఫారంవ్యాన్ క్లీనర్గా పనిచేసు న్నాడు. అయితే గత నాలుగు సంవత్సరాలుగా షెక్షావలిఅల్చర్, కడుపు నొప్పితో బాదపడు తుండేవాడు.దీంతో పలు ఆస్పత్రిలలో చికిత్సలు కూడా చేయించాడు. అయినానయం కాకపోవడంతో కడుపు నొప్పి భరించలేనని రైలుకిందపడి చని పోతానని గత మూడు రోజులుగా తల్లిదండ్రులకు చెబుతుండేవాడు.ఏమికాదు నయమవుతుందని తల్లిదండ్రులు ధైర్యం చెప్పేవారు. ఈ క్రమంలో గురువారం తెల్లవారుజామున రైలుకిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునికి వివాహం కాలేదు. ఆన్ డ్యూటి లోకో పైలట్ నాందేడ్ ఎక్స్‌ప్రెస్ డ్రైవర్ శవాన్ని చూసి హిం దూపురం రైల్వేపోలీసులకు సమాచారం అందించాడు. వారు ధర్మవరంలోని సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని సన పోస్టుమార్టం నిమిత్తం ధర్మవరం ప్రభుత్వాస్పత్రికితరలించినట్టు రైల్వే,హెడ్ కానిస్టేబుల్ ఎర్రిస్వామి తెలిపారు.

## మెడికల్ రంగంలో పనిచేసే కార్మికులకు పిఎఫ్ చెల్లించని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలి : ఏఐటియుసి

అనంతపురం మార్చి 13 ప్రభాతవార్త
ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధ సంఘ) ఆధ్వర్యంలో అనంతపురం పీఎఫ్ ఆఫీసర్ శ్రీనివాసులు వినతి పత్రం ఇవ్వడం ఈ సందర్భంగా మెడికల్ యూనియన్ నాయకులు చిరంజీవి,మనోహర్, వెంకటేష్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి కూడా ప్రభుత్వ హాస్పిటల్లో, మెడికల్ కళాశాలలో,సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో పనిచేసే కార్మికుల పేరున పిఎఫ్ సంబంధించిన అమౌంట్ చెల్లించడం లేదు. కొంతమందికి మాత్రమే 4000 రూపాయలు చెల్లించాల్సిన చోట 500, 200,600 రూపాయలు కార్మికుల శ్రమను దోచుకుంటూ వారి జీవితాలను అందకారంలోకి నెట్టుతున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి .పీఎఫ్ చెల్లించకపోతే కార్మికులకు ఏ విధంగా కాంట్రాక్టర్లు భద్రత ఇస్తారని, పిఎఫ్ చెల్లించని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని, వారిని బ్లాక్లిస్టులో పెట్టాలని మెడికల్ యూనియన్ గా డిమాండ్ చేస్తున్నాం... మీరు చర్యలు తీసుకోకపోతే కార్మికులు నష్టపోతారు. కావున కార్మికులపై దయవుంచి పిఎఫ్ చెల్లించని కాంట్రాక్టర్ పై క్రిమినల్ కేసులు నమోదు చేసి బ్లాక్ లిస్టులో పెట్టాలని కోరుతున్నాం.. లేనిపక్షంలో పెద్ద ఎత్తునా ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాల్సి వస్తుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మెడికల్ యూని యన్ నాయకులు భార్గవి,లక్ష్మీదేవి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


పీఎఫ్ అధికారికి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

## శింగనమల చెరువుకు హంద్రీనీవా నికర జలాలు కేటాయించండి
### - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్

శింగనమల, మార్చి 13 ప్రభాతవార్త
మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ నూతన గ్రామ కమిటీ సమావేశం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శింగనమల చెరువు వర్షం నీటిపై ఆధార పడి ఉందని జిల్లాలోని రెండో అతిపెద్ద చెరువు అయిన శింగనమల చెరువు వరద నీరు కేటాయింపులు ఉన్నాయని చెబుతున్నారు, కానీ వరద నీరు వృథాగా పోయిందని, ఈ చెరువులో నీరు ఉంటే చుట్టు పక్కల 20 గ్రామాల్లోని బోరు బావుల్లో నీరు పుష్కలంగా ఉండి తాగు నీరు, సాగునీరుకు ఎటువంటి డోకా ఉండదన్నారు. కావున శింగనమల చెరువుకు 1 టీఎంసీ హంద్రీనీవా ద్వారా నికర జలాలు కేటాయిం చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నూ తన కమిటీ కార్యదర్శిగా చితంబరప్ప, సహాయ కార్యదర్శిగా దస్తగిరిగా, 9 మంది నూతన కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మధు యాదవ్, చేనేత మధు, మధురెడ్డి, రవి, షేక్షావలి, బాషా, కళ్యాణ్ తదిత రులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

## చర్చిల అభివృద్ధికి అండగా జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్.
### 57వ సర్వసభ్య సమావేశంలో అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు.

అనంతపురం రూరల్,మార్చి13ప్రభాతవార్త:
అనంత జిల్లాలోని చర్చిల అభివృద్ధికి,పాస్టర్లకు జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అండగా ఉండి అన్నీ విధాలుగా సహయ సహకరాలు అందించడం జరుగుతుందని జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు పేర్కొన్నారు. గురువారం రాచానపల్లి పంచాయితీలోని యేసుకృపా మందిరంలో జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 57వ సర్వసభ్య సమావేశంను జిల్లా అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు అధ్యక్షతన కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగీకులుగా బెంజిమెన్, మార్టిన్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వాసులకు తండ్రి అయినా అబ్రహం తనకు కలిగిన సమస్తమును తన భార్యను తనతోకూడనున్న లోతును వెంటబెట్టు కొని ఐగుప్తులో నుంచి నెగెబునకు వెళ్లడం జరిగిందన్నారు.యేసు మీరు అబ్రహం పిల్లలైతే అబ్రహం చేసిన క్రీయలు చేతారన్నారు. దేవునికి ఎలాగ సేవ చేయలో మనము తెలుసు కోవాలన్నారు. అనంతరంపాస్టర్ వైయాకోబుకు రూ.50వేలు, పాస్టర్ సువార్తరాజుకు గుంతకల్ చర్చి మరమత్తుల కోసం రూ.20 వేలు,ఇద్దరు పాస్టర్లుకు వైద్య ఖర్చులకు పాస్టర్ అమృతకుమార్ కురూ.15 వేలు,ఒబ ద్యాకు రూ.15 వేలు ఆర్థిక సహయం అందజేశారు. అనంతరం అసోసియేషన్ తరుపున అతిథు లకు మూమెంటో, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ నవీన్‌కుమార్, పి.మార్కు,జిఆర్ ఆనంద్,మనష్షే, జీవన్‌బాబు ,జహంగీర్ జాషువా,లాబాన్ సుధాకర్, విజయ్‌సింహ,చార్లెస్ నాయక్, వాసుఅనిల్ కాంత్,వైపి.బాబు.ఆనంద్‌రెడ్డి, ప్రకాష్,అధిక సంఖ్యలో దైవసేవకులు పాల్గొన్నారు.


పాస్టర్లకు ఆర్థిక సహాయంను అందజేస్తున్న దృశ్యం.

## వ్యవసాయశాఖ అధికారులు ఎరువులు,విత్తనాల దుకాణాలు తనిఖీ

అనంతపురం రూరల్,మార్చి13 ప్రభాతవార్త:
అనంత రూరల్ మండల,నగర పరిధీలో గల శ్రావణి ఎంటర్‌ప్రైజెస్‌తో పాటు పలు ఎరువులు,విత్తనాల ఫర్టిలైజర్స్ షాపులోని రిజిస్టర్లు,వివిధ రకాల విత్తనాల ప్యాకెట్లను ఏడిఏ రవి,రూరల్ మండల ఏఓ శశికళ గురువారం తనిఖీ చేశారు.ముందుగా ఆత్మహత్యాయత్నం చేసిన రైతు మురళిని వారు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి,ఆత్మహత్యాయత్నానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంత డివిజన్ పరిధీలోని షాపులు అన్ని రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఆదే విధంగా కల్తీలేని ఎరువులు,మందులను అందించాలని అనేక సార్లు చెప్పిన ఎందుకు మా ఆదేశాలను పాటీంచకుండా అప్పుడుడప్పుడు పోరపాట్లు చేస్తు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఎరువులు,విత్తనాల ఫర్టిలైజర్స్ షాపుల యజమానులపై అగ్రహం వ్యక్తం చేశారు.మీరు చేసే చిన్న చిన్న పోరపాట్లు వలన రైతులు నష్టపోయి వారి ప్రాణాలను పొగొట్టుకునే పరిస్థితులు వస్తున్నాయని ఎక్కడైన డీలర్లు నుంచి రైతులకు ఇబ్బందులు వచ్చినప్పుడు ఆ విషయంను అధికారులైన మా దృష్టికి తీసుకరావాలి కదాని అగ్రహం వ్యక్తం చేశారు.మీ పోరపాటు వలన ఇవ్వల ఒక పేద రైతు ఆసుపత్రిపాల్ కావడం జరిగిందని ఆ రైతుకు జరిగిన నష్టాన్ని,అన్యాయంను ఎవరు తీర్చుతారన్నారు.ఇక ముందుఎక్కడ ఏలాంటీ పోరపాటు జరగకుండా జాగ్రత్తలు పాటీంచాలని అలాగే ఎరువుల ను, మందుల ను,విత్తనాలను ఏప్పటీకి అప్పుడు పరిశీలించుకోవాలన్నారు.రిజిస్టర్‌ను పక్కగా అమలుచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


ఫర్టిలైజర్స్‌షాపులో వివిధ రకాల విత్తనాల ప్యాకెట్లను పరిశీలిస్తున్న అధికారులు.

## బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన

శింగనమల,
మార్చి 13 ప్రభాతవార్త
మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో డాక్టర్ శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో విద్యార్థినీలకు బాల్య వివాహాల పైన, వివాహ వయస్సు పైన, లింగ వివక్షతపైన చట్టాలపైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చిన్న వయస్సులో వివాహం జరిగితే జరిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విద్యా బోధకురాలు ఎస్. పర్వీన్, కెజిబివి ప్రిన్సిపాల్ గీతారాణి, హెల్త్ సూపర్‌వైజర్ అశ్వర్థనారాయణ, హెల్త్ ప్రొవైడర్ దివ్యభారతి, ఎఎన్ఎం శైలజా, మహిళా పోలీసు శిల్ప, అంగన్‌వాడీ సిబ్బంది ఆశావర్కర్లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

## పెద్ద మట్ల గొందిలో క్రికెట్ టోర్నీ ప్రారంభం

శింగనమల,
మార్చి 13 ప్రభాతవార్త
మండల పరిధిలోని పెద్ద మట్ల గొంది గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆంజినేయస్వామి క్రికెట్ టోర్నీని గురువారం ప్రారంభించారు. నియోజకవర్గ వ్యాప్తంగా 25 క్రికెట్ టీంలు ఎంట్రీ ఫీజు చెల్లించినట్లు నిర్వాహకులు తెలిపారు. తొలిరోజు బుక్కరాయ సముద్రం మండలం అమ్మవారి పేట గ్రామం, శింగనమల గ్రామ క్రికెట్ టీంలు తలపడ్డాయి. ఈ పోటీల్లో అమ్మవారిపేట టీం విజయం సాధించారు. ఈ టోర్నమెంట్‌లో మొదటి స్థానంలోని టీంకు 15వేలు, రెండో బహుమతి 10వేలు అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.


: క్రికెట్ టోర్నీ ప్రారంభిస్తున్న దృశ్యం

## పల్లా శ్రీనివాస్‌ను కలిసిన రాజశేఖర్ యాదవ్

శింగనమల,
మార్చి 13 ప్రభాతవార్త
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్‌ను గురువారం విజయవాడలోని ఆయన నివాసంలో శింగనమల తెలుగు యువత నాయకులు రాజశేఖ్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజశేఖర్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం భర్తీ చేస్తున్న నామినేటెడ్ పోస్టుల్లో యువతకు అధిక అవకాశం కల్పించాలని భవిష్యత్తులో పార్టీ అభివృద్ధి కోసం వారు చురుగ్గా పని చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఇస్తామని ఆయన తెలిపినట్లు తెలిపారు.


పల్లా శ్రీనివాసు యాదవ్‌తో రాజశేఖర్ యాదవ్

## నాగలగుడ్డం తాండాలో తాగునీటి సమస్యకు పరిష్కారం
### - గ్రామ సర్పంచు జి.లక్ష్మిదేవి

శింగనమల,
మార్చి 13 ప్రభాతవార్త
మండల పరిధిలోని నాగలగుడ్డం తాండాలో గత కొన్ని రోజులుగా ప్రజలు తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతుంటే గురువారం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు ఎంపిడిఓ సహకారంతో గ్రామ సర్పంచు జి.లక్ష్మిదేవి ఆధ్వర్యంలో నాగలగుడ్డం దేవళ్ల చెరువులో కొత్తబోరు వేశారు. అందులో 3 ఇంచుల నీరు పడటంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నీటి సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి, సర్పంచు లక్ష్మిదేవి, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.


బోరు వేస్తున్న దృశ్యం

## శివపురం పెద్దమ్మతల్లి ఆలయం హుండీ లెక్కింపు


పెద్దమ్మతల్లి ఆలయ హుండీ లెక్కింపు దృశ్యం

శింగనమల, మార్చి 13 ప్రభాతవార్త
మండల పరిధిలోని శివపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లి ఆలయం హుండీ గురువారం జిల్లా దేవాదాయ సహాయ కమిషనర్ ఎ.ఆదిశేషు నాయుడు ఆదే శాల మేరకు ఆలయ హుండీని లెక్కించగా రూ.4,77,561 వచ్చి నట్లు గత ఐదు నెలల క్రితం 4,0 2,100 వచ్చినట్లు గతం కంట్టే ఈసారి 74,901 రూపాయి అధికంగా హుం డీ ఆదాయం పెరిగినట్లు జిల్లా డివిజన్ దేవాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ ఎం.వన్నూరుస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దల ఆధ్వర్యంలోనిర్వహించినట్లు ఆలయ ఈఓ శోభ తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో అర్చకులు రామలక్ష్మమ్మ, దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నాటు సారాను నిర్మూలిద్దాం
### - ఎస్ఐ కృష్ణారెడ్డి

రాప్తాడు, మార్చి 13 ప్రభాతవార్త
నాటుసారా త్రాగడం వలన కలిగే అనారోగ్య సమస్యలు నష్టాలుపై ప్రజల్లో అవగాహన కల్పించి, నాటు సారాను నిర్మూలించడానికి రాష్ట్ర ప్రభుత్వం నవోదయం కార్యక్రమాన్ని ప్రారంభించిందని ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఎస్ఐ కృష్ణారెడ్డి తెలియజేశారు. రాప్తాడు మండల కేంద్రంలోని తాశీల్దార్ కార్యాలయంలో తాశీల్దార్ విజయ కుమారితో కలిసి నవోదయం 2.0 పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాటు సారా తయారు చేయడం, అమ్మటం చట్టరీత్యా నేరం అందుకు రూ.5 లక్షలు జరిమానా, 8 సంవత్సరాలు జైలు శిక్ష కూడా విధిస్తారన్నారు. " నాటు సారా మానేద్దాం ఆరోగ్యాన్ని కాపాడుదాం" అనే నినాదంతో ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ర్యాలీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ప్రజలు నాటుసారా తాగకూడదు. దానివలన అనారోగ్య సమస్యలతోపాటు కుటుంబానికి పెద్ద దిక్కును కోల్పోయే అవకాశం కూడా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు కృష్ణనాయక్, నరసింహనాయక్, వీరనారపరెడ్డి, నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎస్ఐ కృష్ణారెడ్డి తదితరులు

## పదో తరగతి పరీక్షలను నిజాయితీగా నిర్వహించండి
### సీఎస్,డీవోలు ఆర్జేడీ శామ్యూల్ ఆదేశం

అనంతపురం న్యూటౌన్, మార్చి 13 ప్రభాతవార్త
నగరంలోని ఎస్ఎస్‌బిఎన్ కళాశాలలో గురువారం మధ్యాహ్నం పదో తరగతి పరీక్షల సీఎస్, డీవోలతో ఆర్జేడీ కె.శామ్యూల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్జేడీ మాట్లాడుతూ...ఈనెల 17వ తేదీ నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు పదో తరగతి, ఓపెన్ స్కూల్ పదో తరగతి పరీక్షలు జరుగుతు న్నాయన్నారు. ఇందు కోసము 135 పరీక్షల సెంటర్లు ఎంపిక చేశామని, అందులో ఏ-క్యాటగిరీ సెంటర్లు 98, బి-క్యాటగిరీ సెంటర్లు 37 ఉన్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 32,803 మంది రెగ్యులర్ విద్యార్థులు, 1114 మంది ఓపెన్ స్కూల్ పదో తరగతి విద్యార్థులు పరీక్షలు రాయడానికి హాజరుకాబోతున్నారన్నారు. 135 మంది సీఎస్‌లు, 135 మంది డీవోలు, దాదాపు 1450 మంది ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. ప్రతి రోజు ఉదయం 9:30 గంటల నుండి 12:45 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షల్లో మాస్ కాఫీయింగ్ జరగకుండా ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్స్ బృందాలను నియమిస్తామన్నారు. ఈ సారి రెగ్యులర్, ఓపెన్ స్కూల్ పదో తరగతి పరీక్షలు ఒకే సారి జరుగుతున్నాయని, అందువలన సీఎస్, డీవోలు, ఇన్విజిలేటర్లు ప్రశ్నపత్రాలను ఒకటికి నాలుగు సార్లు పరిశీలించి విద్యార్థులకు ఇవ్వాలని ఆదేశించారు.పరీక్షల విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరు నిజాయితీగా విధులు నిర్వర్తించాలన్నారు. పరీక్షల్లో ఎలాంటి మాస్ కాఫీయింగ్ జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు కూడా మాస్ కాఫీయింగ్‌కు పాల్పడకుండా నిజాయితీగానే పరీక్షలు రాయాలని సూచించారు. సీఎస్, డీవోలు ఒక రోజు ముందుగానే పరీక్షల కేంద్రాలను పరిశీలించి అక్కడ విద్యార్థులకు కావాల్సిన బెంచీలు, ఫ్యాన్లు, లైట్లు, త్రాగు నీరు, మరుగుదొడ్లు తదితర మౌళిక వసతులు ఉన్నాయా? లేదా? అని పరిశీలించాలని ఆదేశించారు. పరీక్షలు జరిగే సమయంలో భయట వ్యక్తులను అనుమతించకూడదన్నారు. ఈ పరీక్షల్లో ఎలాంటి ఘటన లకు తావులేకుండా, విజయవంతం చేయాలని ఆదేశించారు. డీఈవో ఎం.ప్రసాద్ బాబు, ఏసీ గోవిందునాయక్, డీవైఈవో శ్రీనివా సరావు సీఎస్, డీవోలకు పలు సూచనలు ఇచ్చారు. అంతకముందు జిల్లా సైన్స్ సెంటర్‌లో ఆర్జేడీ పరిధిలోని ఎనిమిది జిల్లాల కోడింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆర్జేడీ కె.శామ్యూల్

## చిన్న వయసులో ప్రేమ వ్యవహారాల జోలికి వెళ్ళకండి
### - బాల్య వివాహాలు, టీనేజ్ గర్భం పై అవగాహన

రాప్తాడు, మార్చి 13 ప్రభాతవార్త
జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ శ్రావణి ఆధ్వర్యంలో హెల్త్ ఎడ్యుకేటర్ యు. వెంకటరమణ, రాప్తాడు కేజీబీవీ పాఠశాలలో సాముదాయక కక్షలు లేదా గ్రూప్ మీటింగ్స్ నిర్వహించి బాల్యవివాహాలు, బాల్య వివాహ నిరోధక చట్టం 2006 టీనేజ్ గర్భం వల్ల జరిగే నష్టాలను పి.సి.పి.ఎన్.డి.టి 1994 చట్టం (గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టం 1994) గురించి అవగాహన సదస్సును నిర్వహించారు. హెల్త్ ఎడ్యుకేటర్ మాట్లాడుతూ.. నేటి సమాజంలో మూఢనమ్మకాలతో, ఇతర కారణాలతో ఆడపిల్లలకి చిన్న వయసులో వివాహాలు చేస్తున్నారని ఫలితంగా ఆడపిల్లల చిన్న వయసులోనే గర్భం దాలుస్తున్నారని దీనిని టీనేజ్ గర్భం అంటారని టీనేజ్ గర్భం వల్ల వివిధ రకాలైన శారీరక మానసిక సమస్యలు ఏర్పడతాయని, ముఖ్యంగా టీనేజ్ గర్భవతి రక్తహీనతకు గురి కావడమే కాకుండా, అధిక రక్త పీడనం, సంక్లిష్ట కాన్పుకు దారితీస్తుందని తద్వారా మాతా శిశు మరణాలు అధికంగా జరిగే అవకాశం ఉంటుందని అవగాహన కల్పించారు. స్త్రీ పురుష నిష్పత్తిలో గణనీయమైన తేడా ఉన్నదని, స్త్రీల నిష్పత్తి గణనీయంగా తగ్గడానికి ప్రధాన కారణం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మగ పిల్లవాడే వారసుడు, వంశోద్ధారకుడు అనే అపోహలు, మూఢనమ్మకాలు బలంగా నాటుకుపోయాయని, మీరు నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి మీరు మీ తల్లిదండ్రులను మీ కుటుంబాన్ని, సమాజాన్ని మార్చాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. పి.సి.పి.ఎన్.డి.టి ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారికి చేయించుకున్న వారికి, ప్రోత్సహించిన వారికి జైలుశిక్ష, జరిమానా విధించబడుతుందని తెలియజేశారు. తల్లిదండ్రులు ఆడబిడ్డను వారసురాలుగా స్వీకరించినప్పుడే స్త్రీల నిష్పత్తి మగవారితో సమాన మవుతుందని కాబట్టి మీరే కుటుంబ సభ్యులను, సమాజాన్ని చైతన్య పరచాలని వివరించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఆడబిడ్డను కాపాడుకుందాం, ఆడబిడ్డను చదవనిద్దాం, స్త్రీల నిష్పత్తిని పురుషులతో సమానంగా ఉండాలనే నినాదంతో ముందుకెళ్లాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భావించడం జరిగింది. కాబట్టి ఆడపిల్లలు బాగా చదువుకున్నట్లయితే తల్లిదండ్రులు వివాహం తొందరగా చేయరని కాబట్టి మీరందరూ బాగా చదువుకొని సరైన వయసులో వివాహం చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, హెల్త్ సూపర్వైజర్ అరుణమ్మ, ఆరోగ్య సహాయకులు నారాయణస్వామి, ఏఎన్ఎం అనిత, ఎంఎల్‌హెచ్‌పి లక్ష్మి, ఆశా కార్యకర్తలు నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థినీలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## సమాచారం హక్కు చట్టంపై అధికారులకు అవగాహన సదస్సు

అనంతపురం వైద్యం మార్చి 13 ప్రభాతవార్త
సమాచార హక్కు చట్టంపై మున్సిపల్ అధికారులకు ఫైట్ ఫర్ రైట్స్ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు కేపీ రాజు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టాన్ని సక్రమంగా అమలు అయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. తప్పుడు సమాచారం ఇచ్చి ఇబ్బందులకి గురి కాకుండా పరిపాలనలో పారదర్శకత అధికారుల్లో జవాబుదారితనంతో పని చెయ్యాలని కోరారు. అధికారులకి ఇలాంటి శిక్షణ చాలా అవసరం అని కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, సూపరింటెండెంట్ ఇంజనీర్ బి. చంద్రశేఖర్ , స్వచ్ఛంద సేవకులు ఏజీ అనిల్ కుమార్ తెలియచేసారు ఈ కార్యక్రమంలో అధికారులు ఫైట్ ఫర్ రైట్స్ సంస్థ టీమ్ బి. శంకర్ రెడ్డి , సాకే సుధాకర్, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా గుడిలో ఘనంగా 24వ వార్షికోత్సవ వేడుకలు

అనంతపురం, మార్చి 13 ప్రభాతవార్త బ్యూరో
స్థానిక వేమన టెలిఫోన్ భవనం దగ్గర ఉన్న షిర్డి సాయిబాబా ఆలయంలో గురువారం 24వ విగ్రహ ప్రతిష్ట వార్షికోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఆలయ కమిటీ తరపున ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఇదే సమయంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో షిర్డిసాయి బాబా మందిరం పాలక వర్గం ప్రెసిడెంట్ జయచంద్ర చౌదరి, సెక్రెటరీ వెంకట స్వామి, ట్రెజరర్ నాగానందం, ఈసి మెంబర్లు రాఘవేంద్ర గుప్తా, రవీంద్రనాథ్, భార్గవసాయి తదితరులు పాల్గొన్నారు.


స్వామివారికి పూజలు నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు


స్వామివారిని దర్శించుకుంటున్న భక్తాదులు


అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

## ఆర్ట్స్ కళాశాలకు అకాడమిక్ "ఏ "గ్రేడ్

అనంతపురం న్యూటౌన్,
మార్చి 13 ప్రభాతవార్త
ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలకు అకడమిక్ పరంగా" ఏ" గ్రేడ్ లభించింది. కళాశాల విద్యాశాఖ ఏటా ప్రతి కళాశాలలోని బోధన , పరిశోధన మౌలిక సదుపాయాలు గురించి అధ్య యనం చేయడానికి డిగ్రీ కళాశాల అధ్యాపకులచే అకడమిక్ ఆడిట్ కమిటీని నియమిస్తుంది. అందులో భాగంగా నలుగురు సభ్యులతో కూడిన కమిటీ గురువారం కళాశాలను సందర్శించింది. ముందుగా ప్రిన్సిపాల్ పద్మశ్రీ తో మాట్లాడి కళాశాల విషయాల గురించి తెలుసుకున్నారు. అనంతరం ప్రతిభాగాన్ని సందర్శించి అందులో అకడమిక్ అంశాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించి అనువైన సలహాలను అందించారు. తర్వాత సాయంత్రం డ్రామా హాల్లో అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు. ఉదయం నుంచి తనిఖీ చేసిన విషయాలు గురించి తెలియజేస్తూ భవిష్యత్తులో మెరుగుపరచుకోవాల్సిన విషయాల గురించి వివరించారు. ఈ సమావేశంలో అకడమిక్ ఆడిట్ సభ్యులు గోపి నాయక్, అన్నపూర్ణ, సయ్యద్ జహ్రూల, కిరణ్ కుమార్, ప్రిన్సిపల్ పద్మశ్రీ , వైస్ ప్రిన్సిపాల్ సహదేవ, ఐక్యూ కోఆర్డినేటర్ జితేంద్ర, తదితరులు పాల్గొన్నారు.


ఏ గ్రేడ్ పత్రాన్ని అందజేస్తున్న కమిటీ సభ్యులు

## రెసిడెన్షియల్ ఉచిత డీఎస్సీ కోచింగ్‌కు ఏర్పాట్లు పూర్తి
### - రేపటి వరకు వెబ్ ఆప్షన్లకు గడువు

అనంతపురం న్యూటౌన్, మార్చి 13 ప్రభాతవార్త
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము సాంఘిక సంక్షేమశాఖ, గిరిజన సంక్షేమ శాఖల ద్వారా ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఉచితవసతి, ఉచిత భోజన సదుపాయాలతో డీఎస్సీ శిక్షణను గుర్తించిన ప్రైవేటు శిక్షణ సంస్థల ద్వారా శిక్షణ ఇప్పించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాధిక గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబందించి శిక్షణ కొరకు అభ్యర్థులు నమోదు కార్యక్రమం కూడా పూర్తి చేయడం జరిగిందన్నారు. కావున సాంఘిక సంక్షేమ శాఖ సంచాలకుల ఉత్తర్వులలో ఉచిత డిఎస్సీ కోచింగ్ కోసం షార్ట్ లిస్ట్ చేయబడిన ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల జాబితా సంబంధిత వెబ్ పోర్టల్లో ప్రదర్శించబడింది అని తెలియజేశారు. "జ్ఞాన భూమి" పోర్టల్, వెబ్ పోర్టల్లో వెబ్ ఆప్షన్స్ సర్వీస్ ప్రారంభించబడి ఉదన్నారు. షార్ట్ లిస్టు చేయబడిన అభ్యర్థులు ఈనెల 15వ తేదీ లేదా అంతకు ముందు వెబ్ ఆప్షన్ సర్వీస్ ద్వారా ఎంప్యానెల్డ్ కోచింగ్ సంస్థలకు తమ ప్రాధాన్యతలను తెలియజేయాలని సూచించినారన్నారు. షార్ట్ లిస్ట్ చేయబడిన అభ్యర్థులు వారి ప్రాధాన్యత ప్రకారం అన్ని కోచింగ్ సంస్థలకు తమ ప్రాధాన్యతలను తెలియజేయాలన్నారు. అభ్యర్థులు శనివారం లోపు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవాలని సూచించారు.

## సిపిఎస్ ఉద్యోగులపై కేసులు ఎత్తి వేస్తామనడం హర్షనీయం
### - ఎపిసిపిఎస్ఈఏ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.రామన్న

అనంతపురం న్యూటౌన్, మార్చి 13 ప్రభాతవార్త
గత ప్రభుత్వం సిపిఎస్ ఉద్యోగుల పై 2022 సెప్టెంబర్ 1న నూతన పెన్షన్‌కు వ్యతిరేకంగా నిర్వహించ తలపెట్టిన కార్యక్రమంకు అనుమతి ఇవ్వకుండా అక్రమంగా, అన్యాయంగా కేసులు బనాయించి ఉద్యమాలను ఉక్కుపాదంతో అణచి వేసి ఉద్యోగులను మానసిక క్షోభకు గురి చేసేలా చేశారని ఇలాంటి అక్రమ కేసులను, గతంలో నమోదు కాబడిన అన్నీ కేసులను విద్యాశాఖ మంత్రి లోకేష్ గారు అసెంబ్లీలో రద్దు చేస్తామనడం చాలా హర్షణీయం అని ఎపిసిపిఎస్ఈఎ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.రామన్న హర్షం వ్యక్తం చేశారు.

## బచ్చన్ ప్లే స్కూల్‌లో రంగుల హోలీ సంబరాలు




బచ్చన్ ప్లే స్కూల్‌లో హోలీ నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం, మార్చి 13 ప్రభాతవార్త బ్యూరో
స్థానిక రామ్‌నగర్‌లో బచ్చన్ ప్లే స్కూల్‌లో 13 మార్చి 2025న హోలీ పండుగను ఎంతో హర్షాతిరేకాలతో, ఉత్సాహంగా జరిపారు. ప్లే గ్రూప్ నుండి 3వ తరగతి వరకు విద్యార్థులు అందరూ రంగులతో ఆడి, పరస్పర ప్రేమను, స్నేహాన్ని పంచుకున్నారు. ఈ వేడుకలు ఒక చిన్న సభతో ప్రారంభమయ్యాయి. ఇందులో ఉపాధ్యాయులు పిల్లలకు హోలీ పండు వివరించారు. హోలీ పండుగ ప్రత్యేకతను వివరించారు. హోలీ అనేది మానవ సంబంధాల్లో ప్రేమను, స్నేహాన్ని, సమానత్వాన్ని చాటే పండుగగా ఉంది అనే సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎకో ఫ్రెండ్లీ హోలీను నిర్వహించారు. విద్యార్థులు ప్రకృతి స్నేహపూర్వక రంగులు, పువ్వులతో హోలీ ఆడి, అందరూ ఆనందాన్ని పంచుకున్నారు. ఉపాధ్యాయులు పిల్లలతో కలిసి గులాబీ, పసుపు, ఆకుపచ్చ రంగులతో హోలీ ఆడి, వారికి ప్రత్యేకమైన అనుభూతిని కలిగించారు. పిల్లలు హోలీ ప్రత్యేక నృత్య ప్రదర్శనలు, పాటలు, చేతి చిత్రలేఖన, పూలహోలీ లాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. వారి ఉత్సాహంతో, సందడితో పాఠశాల ప్రాంగణం ఉల్లాసంగా మారింది. బచ్చన్ ప్లే స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు పిల్లలకు, వారి కుటుంబ సభ్యులకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. పర్యావరణాన్ని పరిరక్షిస్తూ, ఆనందంగా పండుగలు జరుపుకోవాలనే సందేశాన్ని అందించారు.

## డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమాన్ని అర్హులందరూ వినియోగించుకోవాలి
### - ఆర్టీసి రీజనల్ మేనేజర్ సుమంత్ ఆర్ ఆదోని

అనంతపురం కలెక్టరేట్,
మార్చి 13 ప్రభాతవార్త
అనంతపురం జిల్లా కేంద్రంలో ఆర్టీసి రీజనల్ మేనేజర్ సుమంత్ ఆర్ ఆదోని ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమాన్ని అర్హులందరూ వినియోగించుకోవాలని ఆయన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు ఒక్కొక్క బ్యాచ్‌కు 15 మంది చొప్పున 35 బ్యాచులు శిక్షణ పూర్తి చేసుకున్నారని తెలిపారు. డ్రైవింగ్ శిక్షణ పొందడానికి వచ్చే అభ్యర్థులకు నాణ్యమైన డ్రైవింగ్‌లో శిక్షణ కల్పిస్తున్నామన్నారు. శిక్షణకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 21 సంవత్సరాలు నిండి వుండాలన్నారు. అలాగే లైట్ మోటార్ వెహికల్ వుండాలన్నారు. ఎల్ఎంవి లైసెన్స్ తీసుకుని సంవత్సరం పూర్తి అవ్వాలన్నారు. ఎల్ఎంవి లైసెన్స్, ఆధార్‌కార్డుతో ఆర్ఎం కార్యాలయంలో పనివేళల్లో కలవాలన్నారు. ఈ అవకాశాన్ని యువకులు ఉపయోగించుకోవాలని ఆయన తెలియచేశారు.


ఆర్టీసి ఆర్ఎం సుమంత్ ఆర్ ఆదోని

04ATP13_04ATP13.qxd 13-03-2025 PM 10:40 Page 1



# విజయవాడ దుర్గమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీత పూజలు

## కుటుంబసభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్న సునీత

అనంతపురం, మార్చి 13, (ప్రభాతవార్త బ్యూరో)

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజయవాడ కనకదుర్గమ్మకు పూజలు నిర్వహించారు. కుటుంబసభ్యులతో కలిసి ఆమె అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ అమ్మవారిని ఎప్పుడు దర్శించుకున్నా ఒక ప్రత్యేకమైన అనుభూతి ఉంటుందన్నారు. శక్తి స్వరూపిణిగా ఉన్న దుర్గమ్మ తల్లి మా ప్రాంత ప్రజలను చల్లగా చూడాలని వేడుకున్నట్టు తెలిపారు. అమ్మవారి కృపతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. రాజధాని, పోలవరం ప్రాజెక్టులు త్వరలోనే పూర్తి చేసేలా ముఖ్య మంత్రికి అమ్మ వారి కృపాకటాక్షాలు ఉండాలని ఆకాంక్షించారు.



అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఎంఎల్ఏ పరిటాల సునీత

# కూతలేరు వంకపై బ్రిడ్జి నిర్మించండి

## - ముఖ్యమంత్రికి శింగనమల, మడకశిర ఎమ్మెల్యేల వినతి
## - మంత్రి నిమ్మలకు ఉమ్మడి వినతిని అందించిన ఎమ్మెల్యేలు

శింగనమల, మార్చి 13 ప్రభాతవార్త

శింగనమల మండల పరిధిలోని అలంకరాయుని పేటలో కూతలేరు వంకపై బ్రిడ్జి నిర్మించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి శింగన మల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, మడకశిర ఎమ్మెల్యే, టిటిడి పాలక మండలి సభ్యులు ఎంఎస్.రాజులు గురువారం సచివాలయంలోని తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందించారు. అలంకరాయుని పేట గ్రామస్తులు వర్షాకాలంలో కూతలేరు వంక పొంగిన సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు వివరించారు. ముఖ్యంగా విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలంటే తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని, దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. అనంతరం రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని కలిసిన శాసనసభ్యులు ఇద్దరు కూతలేరు వంకపై బ్రిడ్జి నిర్మించాలని ఉమ్మడిగా వినతిపత్రం అందించారు. ఏళ్ల తరబడి అలంకరాయుని పేట గ్రామస్తులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం చూపించాలని మంత్రిని కోరడంతో మంత్రి సానుకూలంగా స్పందించి వంకపై బ్రిడ్జి నిర్మాణా నికి సత్వర చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారు.



మంత్రి నిమ్మలకు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

# వసతి గృహాలలో అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయండి

## - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, మార్చి 13 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలోని ఎస్సీ వసతి గృహాలలో సౌకర్యాల కల్పనకు ఎస్సీ కాలనీలలో అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయాలని రాష్ట్ర మంత్రులు డోలా బాల వీరాంజినేయస్వామి, నిమ్మల రామానాయుడును ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని హెచ్ఎల్సి కెనాల్ ఆధునీకరణ కొరకు చాగల్లు రిజర్వాయర్ నిర్మాణంలో భాగంగా ముంపుకు గురైన ఉల్లికల్లు, ఉల్లికంటిపల్లి గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద పునరావాసం కల్పించాలని అలాగే గండికోట రిజర్వాయర్, లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా తాగునీరు విడుదల కొరకు నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ వినతి పత్రం అందించారు. పై సమస్యలపై మంత్రులు సానుకూలంగా స్పందించి పరిష్కారానికి హామీ ఇచ్చారని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలిపారు.



మంత్రి డోలా బాల వీరాంజినేయస్వామికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# తొలి తెలుగు కవయిత్రి శ్రీశ్రీశ్రీ ఆతుకూరి కుమ్మర మొల్లమాంబ 585 వ జయంతి వేడుకలు సమావేశం

అనంతపురం న్యూటౌన్, మార్చి 13 ప్రభాతవార్త

కలెక్టరేట్‌లోని రెవిన్యూ భవన్‌లో గురువారం ఆతుకూరి కుమ్మర శాలివాహన మొల్లమాంబ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శ్రీవాల్మీకి మహర్షి సంస్కృతం లో రచించిన రామాయణాన్ని శ్రీ ఆతుకూరి కుమ్మర మొల్లమాంబ మొదటిసారిగా తెలుగులోకి అనువదించి రచించిన రామాయణాన్ని మొల్లరామాయణంగా ప్రసిద్ధి చెందినది. అంతటి గొప్ప కవయిత్రి జయంతి వేడుకలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వులతో అనంతపు రంజిల్లా కలెక్టర్ వి.వినోద్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.



కలెక్టర్‌ను సన్మానిస్తున్న దృశ్యం



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రజా ప్రతినిధులు

కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేసి, శ్రీమొల్ల మాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. కవయిత్రి మొల్లమాంబ గురించి కొని యాడారు. జిల్లాలోని కుమ్మర శాలివాహనులు సమస్యలను పరిష్కా రిస్తాం అని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజ మ్మ, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ మలోల, బిసి సంక్షేమ, సాధికారత శాఖ అనంతపురం జిల్లా అధికారులు, కుమ్మర శాలివా హన సంక్షేమ సంఘం, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కుమ్మర శాలి వాహన ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కుమ్మర ఓబుళ పతి, కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు జె.కె.రామా ంజనేయులు, కుమ్మర శాలివాహన సంఘం నాయకు లు లక్ష్మన్న, రామాంజనేయులు, రామకృష్ణ, రమణ, కుమ్మర శాలివాహన మహిళా మణు లు, కుమ్మర శాలివాహన కులవృత్తి దారులు తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో కుమ్మర శాలివాహన నాయకులు కలెక్టర్ వి.వినోద్ కుమార్ దుశ్శాలువతో పుష్పగు చ్ఛం ఇచ్చి ఘనంగా సన్మానిం చారు. విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్ర మాలుతో అందరినీ అలరించారు.

# ప్రేమ, ఆప్యాయత, సంతోషాల హరివిల్లుగా హోలీ పండుగ జరుపుకోవాలి

## - అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆకాంక్ష

అనంతపురం అర్బన్, మార్చి 13 ప్రభాతవార్త

హోలీ పండుగ సందర్భంగా ప్రతి ఇల్లు ప్రేమ, ఆప్యాయత సంతోషాల హరివిల్లుగా మారాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆకాంక్షించారు. అర్బన్ నియోజకవర్గ ప్రజలకు ఆయన హోలీ శుభాకాంక్షలు తెలిపారు. శాంతి సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే హోలీ రంగుల పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. సహజ సిద్ధమైన రంగులతో, సాంప్రదాయ పద్ధతులతో, రంగుల పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నారు. హోలీ పండుగ భారతీయ సామాజిక సాంస్కృతిక జీవన ప్రత్యేకతను చాటుతుందని వ్యాఖ్యానించారు. నిత్య జీవనంలోని కష్టాలను కాసేపు మరిచి, వయోభేదం లేకుండా అన్ని వర్గాల ప్రజలు కలిసి మెలిసి ఈ పండుగ జరుపుకోవాల న్నా రు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అటు సంక్షే మం, ఇటు అభివృద్ధి ఫలాలు ప్రతి ఇంటా ఆనందాన్ని నింపుతున్నాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలియజేశారు.



ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

# ఆగిపోయిన టీడ్కో ఇళ్లను పూర్తి చేయండి - ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్, మార్చి 13, ప్రభాతవార్త

గత వైసీపీ ప్రభుత్వ నిర్వాహకం వలన 2018 టిడిపి హయంలో మంజూరైన టిడ్కో ఇల్లు అర్ధాంతరంగా ఆగిపోయాయని, ఈ ప్రభుత్వం లోనైనా వాటి నిర్మాణాలనీ పూర్తి చేయాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. శాసనసభ సమావేశాల సందర్భంగా గురువారం ప్రశ్నోత్తరాల సమయంలో పుట్టపర్తి టిట్కో ఇండ్ల నిర్మాణంపై ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రస్తావించారు. 2018లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టపర్తి మున్సిపల్ పరిధిలో 16.35 ఎకరాలలో 1243 టిడ్కో ఇండ్లను మంజూరు చేశారు. అయితే ఆ తర్వాత 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం 811 గృహాలను రద్దుచేసిందని వీటిలో 432 గృహాలను కట్టిస్తామని లబ్ధిదారులకు హామీ ఇచ్చారు.

అందులో కేటగిరి వన్ కింద 80 శాతం, కేటగిరి టు కింద 50 , కేటగిరి 3క్రింద 20 శాతం పనులు పూర్తి చేసుకున్నాయని తెలిపారు. అయితే ఇండ్ల నిర్మాణం కోసం చాలా మంది లబ్ధిదారులు కట్టిన డిపాజిట్ల డబ్బులు కూడా వెనక్కి ఇవ్వలేదని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. పుట్టపర్తి మున్సిపల్ పరిధిలో టిడిపి హయాంలో మంజూరైన వాటిలో వైసిపి ప్రభుత్వం 811 గృహాలను రద్దు చేసిందని వాటికి ఈ ప్రభుత్వం రీటెండర్లు నిర్వహించి తిరిగి ఇల్లు కట్టించే అవకాశం ఏమైనా ఉందా అని ప్రభుత్వాన్ని కోరారు. గత వైసిపి ప్రభుత్వ మోసపూరిత వాగ్దాన నిర్వాహకం వల్ల సుమారు 6వేల కుటుంబాలు ప్రభుత్వానికి కట్టిన డిపాజిట్లు తిరిగి రాక పోవడమే కాకుండా ఇల్లు వారి పేరుపై మంజూరు కావడం వల్ల బ్యాంకు వాటికి ఇచ్చిన రుణాలు కట్టలేకపోవడం ప్రభుత్వం ఇల్లు కూడా ఇవ్వకపోవడ ంతో వారు ఇప్పుడు డిపార్టరుగా బ్యాంకులు మొండి బకాయిలు కింద చూపిస్తూన్నాయని ఈ అంశాన్ని ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. తిరిగి వారికి బ్యాంకులు రుణాలు ఇచ్చే పరిస్థితి లేదని అలాంటి వారినీ ఈ ప్రభుత్వం ఆదుకో వాల్సి న అవసరం ఎంతైనా ఉందని ఎమ్మె ల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం ద్వారా పురపాలక శాఖ మంత్రి నారాయణ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై మంత్రి స్పందిస్తూ ప్రభుత్వం తప్పకుండా టిట్కో ఇళ్లను సకాలంలో పూర్తి చేసి అర్హులైన ప్రజ లకు అందజేస్తుందన్ని హామీ ఇచ్చారు.



శాసనసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

# విద్యార్థులు తమ సత్తా ఏమిటో ప్రపంచానికి చూపించాలి

**మొదటిపేజి తరువాయి...** ముద్ర వేయాలన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , బ్లాక్ చైన్, ఐఓటి వంటి అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీల్లో బలమైన పునాదిని నిర్మించుకోవాలన్నారు. కమ్యూనికేషన్, టీమ్ వర్క్ , నాయకత్వం వంటి సాఫ్ట్ స్కిల్స్ అభివృద్ధి చేసుకోవాలన్నారు. మీ రంగంలోని తోటివారు మరియు నిపుణులతో నెట్వర్కింగ్ ఏర్పాటు చేసుకొని అవసరమైనప్పుడు సలహాదారులు లేదా మార్గదర్శకుల సహాయం తీసుకోవాలన్నారు.2047 నాటికి ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో భారతదేశం మొదటి స్థానంలో ఉండాలంటే సాంకేతిక నైపుణ్యం కలిగిన యువకుల కృషి ఈ దేశానికి ఎంతో అవసరమన్నారు. విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని వాటి సాధనకు కృషి చేయాలన్నారు. సాంకేతిక నవీకరణ, సుస్థిరాభివృద్ధి, స్మార్ట్ నగరాలు, జాతీయ భద్రత, విద్య మరియు శిక్షణ, సామాజిక సమస్యల పరిష్కారం రంగాలలో నైపుణ్యాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. 2047 వికసిత్ భారత్ లక్ష్యంగా నేటి యువ ఇంజనీర్లు సాంకేతిక, ఆర్థిక, మరియు సామాజిక అభివృద్ధికి కీలక పాత్ర పోషించి 2047 నాటికి భారత్ ను అగ్రగామి దేశంగా రూపొందించాలన్నారు.ఇందులో భాగంగా విద్యార్థులతో ఇంటరాక్ట్ అయి, అధ్యాపకునిగా మారి విద్యార్థులకు జిల్లా కలెక్టర్ పాఠాలు చెప్పారు. వారి ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు వినూత్నంగా ఆలోచించాలన్నారు. మీ సమస్యలకు మీరే జవాబు చెప్పాలని, అవకాశాలను అందిపుచ్చుకోవాలని, అందుకోసం అవసరమైన శ్రమ పెట్టాలని, శ్రమ పెట్టకుండా ఏది సాధించలేరన్నారు. విజయం అంటే బతికి ఉండాలి, మానసికంగా ధైర్యంగా, ఆరోగ్యంగా ఉండాలి, మీ గురించిన పాత్రలను పూర్తి చేయాలి, మంచి చేయాలి, ఇతరులకు చెడు చేయరాదన్నారు. నేను ఐఏఎస్ చదివేటప్పుడు ఐఏఎస్ కావాలని అనుకున్నానని, దానిని సాధించానన్నారు. మీకు కూడా ఒక గోల్ ఉండాలని, ఏం చేయాలనుకున్నారో దానిని ఫుల్ పిల్ చేసుకోవాలన్నారు. విద్యార్థులు వారి భవిష్యత్తును వారే సృష్టించుకోవాలని సూచించారు... ఈ సందర్భంగా ఇయర్ ఆఫ్ ఏఐ 202526 బ్యానర్ ని జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ని కళాశాల ఎండి, తదితరులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాస్, గుత్తి మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియా, డీఎల్డిఓ విజయలక్ష్మి, తహసీల్దార్ ఉషారాణి, గేట్స్ కళాశాల ఎండి రఘునాథరెడ్డి, డైరెక్టర్ శ్రీవాణి, ప్రిన్సిపాల్ సుధాకర్, ఏవో ఇంతియాజ్ భాష, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి ఇబ్బంది రాకుండా అత్యవసరమై మరమ్మతు పనులు చేపట్టాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, మార్చి 13 ప్రభాతవార్త

వేసవిలో తాగునీటి ఇబ్బంది రాకుండా అత్యవసరమైన మరమ్మత్తుపనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో 53వ శ్రీసత్యసాయి వాటర్‌సప్లై ప్రాజెక్ట్ బోర్డ్ కమిటీ సమావేశాన్ని సంబంధిత శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలం మొదలైనందున ప్రజలకు తాగునీటికి ఇబ్బంది రాకుండా కొత్త పైప్‌లైన్‌ను, మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశిం చారు. ఈ సందర్భంగా సిపిడబ్ల్యుఎస్ పథకం ఉమ్మడి అనంతపురం జిల్లాలో పెద్దకుట్ల పుట్టపర్తి రోడ్డు వైడెనింగ్‌లో పైప్‌లైన్ డ్యామేజ్ అయ్యాయని వాటిని రోడ్డు వైడెనింగ్ చేసిన కాంట్రాక్టర్ మరమ్మత్తు పనులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చిన్నకోట్ల నుండి కదిరి వెళ్ల పలుచోట్ల పైపులైన్ డ్యామేజ్ అయిందని దీనిని 15 రోజుల్లో పూర్తి చేయాలన్నారు. కళ్యాణదుర్గం పరిధిలోని చిన్నంపల్లి, ఆత్మకూరు, పప్పూరు, బికె సముద్రం తదితర ప్రాంతాల్లోని పైప్‌లైన్ డ్యామేజ్ పనులను 15 రోజుల్లో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సిపిడబ్ల్యుఎస్ పథకాల కోసం పరిపాలనా అనుమతులను, కౌకుంట్ల గ్రామ సమీపంలో దెబ్బతిన్న ఏసి పైప్‌లైన్‌ను మార్చడం, వివిధ నీటి శుద్ధి ప్లాంట్లలో గ్యాస్ క్లోరినేషన్ ప్లాంట్లను అందించడం, కల్లూరు రైల్వేస్టేషన్ సమీపంలో దెబ్బతిన్న ఏసి పైపలైన్‌తో పాటు పామిడిలో దెబ్బతిన్న ఏసి పైప్‌లైన్, కుందుర్పి లైన్‌లోని చిన్నంపల్లి గ్రామ సమీపంలో దెబ్బతిన్న ఏసి పైప్‌లైన్‌ను మార్చడం, పెద్దపప్పూరులోని ఇన్‌ఫిల్ట్రేషన్ వెల్ నుండి సిఎల్‌విఆర్ వరకు కొత్త పైప్‌లైన్ అందించడం అనంతపురంలోని ఎస్ఎస్ ఎస్‌డబ్ల్యుఎస్‌పి బోర్డ్ యొక్క సిపిడబ్ల్యుఎస్ పథకాల యొక్క వివిధ పంప్ హౌసుల్లో కొత్త పంపు సెట్‌లను అందించడం, చిన్నకోట్ల జిఎల్‌బిఆర్ నుండి ముదిగుబ్బ పంప్‌హౌస్ వరకు 2వ లైన్‌ను ప్రారంభించడం తదితర అను మతి కోసం ప్రతిపాదనలు మరమ్మతులు, పునరుద్ధరణలు, ప్రత్యేక మరమ్మతులు, విద్యుత్ ఛార్జీల కోసం ప్రణాళికలు తయారు చేయా లని కలెక్టర్ అధికారు లకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌ప ర్సన్ బోయ గిరిజమ్మ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇఆర్ సురేష్, సిఈఓ రామచం ద్రరెడ్డి, ఏపిఎస్‌పిడిసిఎల్ ఆర్.శేషాద్రిశేఖర్, హెచ్ఎల్‌సి రాజశేఖర్, డిపిఓ నాగరాజునాయుడు, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామారావు, అసిస్టెంట్ ఇంజనీర్ ఎంఎ చౌదరి, అసిస్టెంట్ ఇంజనీర్ భార్గవ్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



పాల్గొన్న అధికారులు

# సూపర్ సిక్స్.. సూపర్ ఫ్లాప్

## - ఎన్నికల్లో చెప్పిన హామీలన్నీ నెరవేర్చాలి - కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వై.మధుసూదన్ రెడ్డి
## - అనంతపురం అసెంబ్లీ ఇంచార్జ్ షాలి దాదాగాంధీ

అనంతపురం, మార్చి 13 ప్రభాతవార్త బ్యూరో

ఎన్నికల ముందు చెప్పిన హామీలన్నీ నెరవేర్చాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వై.మధుసూదన్‌రెడ్డి, షాలీ దాదాగాంధీ, జిల్లాలోని అన్నీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలారెడ్డి ఆదేశాల మేరకు థాలీ భజావో కార్యక్రమం పేరిట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందర ప్లేట్లు, స్పూన్లతో పెద్దశబ్దం చేస్తూ మొద్దు నిద్రలో ఉన్న కూటమి ప్రభుత్వాన్ని నిద్రలేపే ప్రయత్నాన్ని కాంగ్రెస్ నాయకులతో, కార్యకర్తలతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతపురం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం దగ్గరి నుండి ర్యాలీగా బయలుదేరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా, థాలీ భజావో కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి నేటికి 227 రోజులు అయిందని, ఇప్పటివరకు సంక్షేమ పెన్షన్లు, ఉచితగ్యాస్ తప్ప ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, పథకాలను అమలు చేయలేదన్నారు. కమిటీలతో, ప్రణాళికలతో కాలయాపన చేస్తున్నారన్నారు. బాబు షూరిటీ, భవిష్యత్తు గ్యారంటీ అని బాబు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా మూలన పెట్టారన్నారు. కూటమి ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకపోవడంతో పేద విద్యార్థులు అర్ధాంతరంగా చదువులకు దూరం అవుతున్నారని, సర్టిఫికెట్లు ఇవ్వకుండా కాలేజీల యాజమాన్యాలు విద్యార్థులను వేధిస్తున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వం తక్షణమే దాదాపు రూ.4000 కోట్ల ఫీజు బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్ పథకాలు మాత్రమే కాదు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన కూటమి నాయకులు నమ్మించి నట్టేట ముంచారని అన్నారు. 12వ పిఆర్సి వేయకపోవడం న్యాయమా? అని ప్రశ్నించారు. ఏ పెన్షన్ స్కీము ఉందో ఉద్యోగులకు అర్థం కాని పరిస్థితి ఏర్పడిందన్నారు. అసలు ప్రభుత్వ నిర్ణయం ఏమిటో కూడా చెప్పడం లేదని తెలిపారు. కూటమినేతలకు వచ్చిన సూచనలు, వినతులు, యువగళంలో వచ్చిన రిప్రజెంటేషన్, జనవాణి రూపంలో జనసేనకు వచ్చిన వినతులు మరియు ఆన్లైన్లో వచ్చిన సూచనలు అన్ని క్రోడీకరించి ప్రజా మేనిఫెస్టో తయారు చేశామని అని చెప్పుకుంటున్న కూటమి నేతలు సూపర్‌సిక్స్ పథకాలను తక్షణమే అమలు చేయాలని, లేనియెడల ప్రజా ఆందోళన తప్పదని కాంగ్రెస్ పార్టీ కూటమినేతలను డిమాండ్ చేసింది. అలాగే రాష్ట్రంలో ఉన్న తెలుగు దేశంపార్టీ, బిజేపీ, పవన్ కళ్యాణ్ పార్టీ మరొక్కసారి ప్రజలను మోసం చేసిందన్నారు. నిరసన కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున రావడం జరిగింది. షర్మస్ వాలి కొండరెడ్డి ఐఏమామ్, సూర్య నారా యణ రెడ్డి, హరిరాయల్, కృష్ణ, శంకర్‌రాయల్ రామాంజి గాలిమల్లికార్జున, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# సైబర్‌సెక్యూరిటీ పై ముగిసిన రెండు రోజుల వర్క్‌షాప్

అనంతపురం, మార్చి 13 ప్రభాతవార్త బ్యూరో

పివికెకె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అనంతపురంలో "భవిష్యత్ భద్రత కోసం సైబర్‌సెక్యూరిటీ వ్యూహాలు సంఘటనల ప్రతిస్పందన " అనే సైబర్‌సెక్యూరిటీ అంశంపై రెండు రోజుల వర్క్‌షాప్ బుధ, గురువారాలలో నిర్వహించారు. ఈ సదస్సుకు విష్ణువర్ధన్ చంద్రుపట్ల, ప్రిన్సిపల్ సెక్యూరిటీ, సిటిఇఎం ఆర్కిటెక్ట్ నేషనల్ ఇన్ఫర్మేషన్ సెంటర్(ఎన్‌సిఐ) న్యూ ఢిల్లీ వారు పాల్గొన్నారు. ఈ సెమినార్‌లో ముఖ్య వక్తగా పాల్గొని, సైబర్‌సెక్యూరిటీ అనేది కేవలం ఐటి రంగం మాత్రమే కాకుండా, ప్రతీ రంగంలో ఒక కీలక అంశంగా మారిందని వివరి ంచారు. సైబర్ టెర్రరిజం, డేటా దోపిడీ, మల్వేర్ దాడుల వంటి సైబర్‌రిస్క్లు పెరుగుతున్న నేపథ్యంలో, సైబర్‌సెక్యూరిటీ వ్యూహాలు కేవలం టెక్నికల్ పరిష్కారాలు మాత్రమే కాకుండా, సంస్థలపై సైబర్ దాడుల ప్రభావం తగ్గించడానికి తగిన జాగ్రత్తలు, ఉత్తమ సాధనాలను అమలు చేయడం అనివార్యమని ఆయన చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.బండి రమేష్ బాబు మాట్లాడుతూ " సెక్యూరిటీ రంగంలో ఉన్న కొత్త అంశాలు ఈ సెమినార్ ద్వారా విద్యార్థులకి శక్తివంతమైన టూల్స్, అలాగే సైబర్‌భద్రతకు సంబంధించి వెతికే ఛాలెంజ్‌లను ఎలా ఎదుర్కోవాలి అనే అంశంపై అవగాహన కలిగిందన్నారు. సదస్సు విజయవంతంగా నిర్వహి ంచడంలో, ఎలక్ట్రానిక్స్ కమ్యూని కేషన్ ఇంజనీరింగ్ విభాగం, కెరీర్ గైడెన్స్ సెల్ కీలకపాత్ర పోషించిందన్నారు. వారి అనుభవంతో, ఈ కార్యక్రమం కేవలం జ్ఞానాన్ని పెంచడమే కాకుండా, సైబర్ భద్రత పరంగా ప్రాముఖ్యతను విద్యార్థుల మనస్సు లో సెట్ చేయడానికి వీలు కల్పించింది" అని తెలిపారు కళాశాల చైర్మన్ డా.పల్లె కిషోర్ మట్లాడుతూ " సైబర్ భద్రతా రంగంలో మా విద్యార్థులకి అత్యున్నతమైన శిక్షణ అందించడం, వారిని భవిష్యత్తులో రాబోయే సైబర్ సవాళ్లకు మరింత సిద్ధంగా చేయడం మన సంస్థ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా,దీప్తి జోర్దాన, కార్పోరేట్ ట్రైనర్ వహీద, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న దృశ్యం

# జిల్లా ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పి జగదీష్

## - మత సామరస్యం పాటిస్తూ సంతోషకర వాతావరణంలో హోలీ పండగ జరుపుకోవాలి

అనంతపురం కలెక్టరేట్, మార్చి 13 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పి పి.జగదీష్ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. ప్రజలందరూ మత సామరస్యం పాటిస్తూ సంతోషకర వాతావరణంలో హోలీ పండగ జరుపుకోవాలని ఆయన సూచించారు. ఎవరి మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించకుండా, ఇబ్బంది కలిగించకుండా పండుగ జరుపుకోవాలన్నారు. జిల్లాలోని ముఖ్యమైన పట్టణాలు, ప్రదేశాలు, కాలనీలు, రహదారులపై సిసి కెమెరాలు వుండడంతో పాటు డ్రోన్లు కూడా వినియోగిస్తున్నామని తెలియచేశారు. ఎవరినైనా కించపరిచేలా లేదా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం లేదా ఏవేని సమస్యలకు కారణమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి పర్వదినాల సందర్భంగా ముఖ్యంగా యువత ఆదర్శంగా వుండాలన్నారు. ద్విచక్ర వాహనాలపై వేగంగా, సైలెన్సర్లు తొలగించి పెద్ద శబ్దాలు చేసుకుంటూ వెళ్ళరాదన్నారు. ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా ఉత్సవం జరుపుకోవాలన్నారు. సాంప్రదాయ పండుగలు ఏవైనా ప్రజలు కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలి అన్నారు. పండుగ వేళ ఎవరైనా గొడవలు పడి నా, అసత్య ప్రచారం చేసినా, ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా, మహి ళలను వేధింపులకు గురిచేసినా కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా వుండాలని ఎస్పి విజ్ఞప్తి చేశారు.



జిల్లా ఎస్పి జగదీష్

# పేదల జీవితాల్లో వెలుగులే లక్ష్యం

**మొదటిపేజి తరువాయి...** నిర్వర్తించాను. పీజీ తర్వాత హిందూపురం సేవామందిరంలో వయోజన విద్య విభాగంలో ఏపీఓగా రెండేళ్లు పనిచేశాను. తర్వాత బత్తలపల్లిలో ఎస్కేజీఎం జూనియర్ కళాశాలలో ఎకనామిక్స్ లెక్చరర్‌గా ఏడు సంవత్సరాలు చేశాను.

**సెర్ప్‌తో పేదలకు సేవ :** 2000 సంవత్సరంలో డీఎస్సీ పరీక్ష రాసి గ్రామీణాభివృద్ధి సంస్థ (సెర్ప్)లో ఏపీఎం ఉద్యోగానికి ఎంపికయ్యాను. పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, కార్యక్రమాల ద్వారా వారి జీవితాల్లో వెలుగులు తీసుకొచ్చేందుకు ఇదికూడా ఒక అవకాశంగా భావించాను. కుటుంబ సభ్యులందరూ నాకు ఈ ఉద్యోగం రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. 2003లో రాష్ట్రస్థాయిలో పరీక్ష రాసి జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ (స్పెషలిస్టు)గా ఎంపికయ్యాను. అనంతపురంలో 23.10.2003 నుంచి 01.10.2005 వరకు విధులు నిర్వర్తించాను. ఆ తర్వాత ధర్మవరంలో 23.10.2005 నుంచి 22.10.2009 వరకు ఏరియా కోఆర్డినేటర్‌గా పని చేశాను. అలాగే కర్నూలు జిల్లాలో అభయ హస్తం డీపీఎంగా 23.10.2009 నుంచి 09.06.2011 వరకు పని చేశాను. అనంతపురం జిల్లాలో ప్రాజెక్ట్ మేనేజర్ (డిజేబుల్డ్ యూనిట్-సదరం)గా 10.06.2011 నుంచి 10.06.2016 వరకు పనిచేశాను. ధర్మవరం ఏరియా కోఆర్డినేటర్‌గా 11.06.2016 నుంచి 26.07.2019 వరకు పనిచేశాను. డీపీఎంయూ ప్రాజెక్ట్ మేనేజర్ (ఐబీ)గా 27.07.2019నుంచి 07.01.2021 వరకు పనిచేశాను. అలాగే అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్(ఏపీడీ)గా 08.01.2021 నుంచి 26.06.2024 వరకు పనిచేశాను. అలాగే ప్రాజెక్ట్ డైరెక్టర్ (ఎఫ్ఏసీ)గా 26.06.2024 నుంచి 14.07.2024 వరకు పనిచేశాను. ఆ తర్వాత ఏపీడీగా 14.07.2024 నుంచి 03.10.204 వరకు పనిచేశాను. తర్వాత 04.10.2024 నుంచి తిరిగి పీడీ (ఎఫ్ఏసీ)గా కొనసాగుతున్నాను. వచ్చే ఏప్రిల్ నెలలో ఉద్యోగ విరమణ ఉంది.

**సేవలకు గుర్తింపుగా ఉత్తమ అవార్డులు :** నా సర్వీసులో వివిధ రకాల హోదాల్లో పనిచేశాను. ఇప్పటి వరకు నేను చేసిన సేవలకు గుర్తింపుగా 15 అవార్డులు వరించాయి. మంత్రులు, కలెక్టర్లు, పీడీల చేతుల మీదుగా అందుకున్నాను. అవార్డులు అందుకున్న ప్రతిసారీ నేను మరింత బాధ్యతగా పనిచేయాలనుకుంటాను. ఉన్నతాధికారులు, సిబ్బంది సహకారంతోనే ఇన్నేళ్ల సర్వీసులో సాఫీగా ముందుకు వెళ్తున్నాను.

**వైవాహిక జీవితం :** నేను 1993లో పెద్దలు కుదుర్చిన వివాహం చేసుకున్నాను. నా భార్య బి.ప్రసన్నలక్ష్మి ఎస్‌జీటీగా కనగానపల్లి మండలంలో విధులు నిర్వర్తిస్తున్నారు. మాకు ఇద్దరు సంతానం. అబ్బాయి బి.మనోజ్‌కుమార్‌ను ఐఏఎస్ చేయాలనుకున్నాను. అయితే ఎంటెక్ పూర్తి చేసి కేపీటీసీఎల్‌లో ఏఈఈగా ఉద్యోగం సాధించాడు. ఇక అమ్మాయి దివ్యసాయిని డాక్టర్‌గా చూడాలనుకున్నాను. ఇటీవలే ఆయుర్వేదిక్ వైద్య (బీఏఎంఎస్) కోర్సు పూర్తి చేసింది.

**ప్రణాళికాబద్ధంగా లక్ష్యం వైపు అడుగులు :** యువత తాము చదువుకున్న చదువులకు అనుగుణంగా ఒక లక్ష్యం నిర్దేశించుకోవాలి. అందుకు అనుగుణంగా సాధన చేయాలి. అవకాశాలను అందిపుచ్చుకోవాలి. ఉద్యోగం ఏది వచ్చినా అందులో చేరి.. రాణించడంతో పాటు కుటుంబానికి, తల్లిదండ్రులకు చేదోడువాదోడుగా నిలవాలి. మానవతాదృక్పథంతో సేవ చేయాలనే ఆలోచన కూడా ఉండాలి.